ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

మంగళవారం 10.02.2026 | సంపుటి :12 సంచిక : 202 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

తెలంగాణకేమిచ్చారు?

12ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్నారు
భాజపాకు ముఖ్యమంత్రి రేవంత్ సూటి ప్రశ్న

- రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి
- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి, మున్సిపల్ పోరుకు సంబంధం ఏమిటి?
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్
- బీహార్, యూపీలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సామ్యతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- మరి ఇద్దరు కేంద్రమంత్రులు ఏం చేస్తున్నట్లు?
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

"2014-19 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు."

"బీఆర్ఎస్ నేతలు దోపిడీకి అలవాటుపడ్డారు. గతంలో సహజవనరులను కూడా దోచుకున్నారు. ఆఖరికి భార్యభర్తలు మాట్లాడుకునే టెలిఫోన్ సంభాషణలను కూడా వదల్లేదు. వాళ్ల పైశాచిక ఆనందానికి ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారు. బీఆర్ఎస్ నేతలు విచారణకు వెళ్లేటప్పుడు ఏదో యుద్ధానికి వెళ్తున్నట్లు వచ్చారు." - సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం మిగతా 2లో..

కవితను జైలుకు పంపి కేటీఆర్, హరీశ్ సీఎం అవుదామనుకుంటున్నారు

- కలిసి సంపాదించారు. పంపకాల్లో తేడా వచ్చి కొట్టుకుంటున్నారు
- విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

ముగిసిన ప్రచారం

రేపే పోలింగ్ • పురపోరుకు సర్వం సిద్ధం

116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఎన్నికలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగి సింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాం గ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వ హించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపా లిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నా యి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మో గిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారా యి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కదతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో మిగతా 2లో..

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- అందరికీ సంక్షేమ ఫలాలు చేరాలంటే ప్రజాప్రభుత్వాన్నే ఆశీర్వదించాలి
- మధిర మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మధిర, ఫిబ్రవరి 09 (జనంసాక్షి): రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధిర పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయి వారు ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే వచ్చేవి కానీ మేము మిగతా 2లో..

'సర్' కొనసాగాల్సిందే



ప్రక్రియకు ఎలాంటి అడ్డంకులు కల్పించవద్దు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): బెంగాల్‌లో నిర్వహిస్తోన్న 'సర్' కసరత్తును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సర్ ప్రక్రియలో ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే తాము కల్పించుకుంటామని పేర్కొంది. అంతేకానీ సర్ ప్రక్రియలో అడ్డంకులు కల్పించే ప్రయత్నాలు చేయవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్) కోసం 300మంది అధికారులను కేటాయించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని కోరితే..80 మంది గ్రేడ్-2 స్థాయి అధికారులనే కేటాయించిందని న్యాయస్థానానికి ఈసీ తెలియజేసింది.మరోవైపు ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని బెంగాల్ ప్రభుత్వం పేర్కొంది. ఇంటి పేర్లలో అక్షరదోషాలు, వివాహం తర్వాత మహిళల చిరునామాలలో మార్పు వంటి చిన్న లోపాలను సాకుగా చూపి.. ఓట్లు తొలగిస్తున్నారని ధర్మాసనానికి తెలిపింది. దీనివల్ల 1.36 కోట్ల మంది ఓటర్లు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. తమ స్థానికతను నిరూపించుకోవడానికి ఓటర్లకు మిగతా 2లో..

రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు..
ఇది భారీ దోపిడీ

2 లో

డిజిటల్ మోసాలపై సుప్రీం కోర్టు

గూండారాజ్యాన్ని మేం ఆమోదించం : సీజేఐ

దండాలకు కాలం చెల్లింది

ఏప్రిల్‌లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తే సహించం
- అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?
- బెదిరింపులకు భయపడం
- ఎన్నికల ప్రచార సభలో మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి (జనంసాక్షి): రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కు పాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నిక లు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మిగతా 2లో..

స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం?

సభలో తమను మాట్లాడనివ్వడం లేదని విపక్షాల ఆరోపణ

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది. అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ఇప్పటికే విపక్షాలు నోటీసులిచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పందించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తమ చర్య కోసం వేచిచూడాలని పేర్కొంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రసంగించేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీని స్పీకర్ అనుమతించలేదని ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇక, కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన భాజపా ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.ఈ తీర్మానం తీసుకురావాలంటే కనీసం 100 మంది ఎంపీల సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన మిగతా 2లో..

నరవాణే బుక్ భయం వల్లే ప్రధాని మోదీ

సభకు రావడం లేదు

కాంగ్రెస్ సభ్యులు ప్రధానిని అటాక్ చేసే ప్రశ్నే లేదు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే రాసిన పుస్తకం అంశంలో భయపడడం వల్లే ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు రావడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని సభ ఆమోదించిన విషయం తెలిసిందే. ఎంపీల వల్ల ప్రధాని ప్రాణాలకు ముప్పు ఉన్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎవరైనా మోదిని బెదిరిస్తే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాహుల్ గాంధీ అన్నారు. గడిచిన గురువారం కొందరు మహిళా ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేపట్టడం వల్ల ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.అమెరికా వాణిజ్య ఒప్పందం అంశంలో భయపడుతున్న ప్రభుత్వం.. బడ్జెట్‌లో చర్చ చేపట్టేందుకు వణుకుతోందని ఇవాళ రాహుల్ విమర్శించారు. ఆ వాణిజ్య ఒప్పందం కుదిరిన తీరు, దాని వల్ల రైతులకు ఎదురు కానున్న సమస్యలను చెప్పేందుకు ప్రభుత్వం జంకుతోందన్నారు. ప్రధాని మోదీని బెదిరించేందుకు సభ్యులు ప్లాన్ చేశారన్న ఊహాగానాలు చాలా డిస్టర్బింగ్‌గా ఉన్నాయని, అలాంటి అంశం ఏమీ లేదని, సభ్యుల వల్ల కాదు.. తాను చెప్పబోయే నిజాన్ని తట్టుకోలేక, భయంతో ప్రధాని సభకు రావడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ప్రధానిని అటాక్ చేసే ప్రశ్నే లేదని, ఆయన ధైర్యంగా సభకు రావాలని, ఎవరైనా దాడి చేస్తారన్న సమాచారం ఉంటే, ఆ వ్యక్తిని అరెస్టు చేయాలని, మిగతా 9లో..

యురేనియం శుద్ధిపై తగ్గేదిలేదు

మమ్మల్ని ఎవరూ భయపెట్టలేరు

అమెరికాతో అణు చర్చలు జరుగుతోన్న వేళ ఇరాన్ కీలక వ్యాఖ్యలు

టెహ్రాన్(జనంసాక్షి): అమెరికాతో అణు చర్చలు జరుగుతోన్న వేళ ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. యురేనియం శుద్ధిపై తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. తమను ఎవరూ భయపెట్టలేరంటూ అగ్రరాజ్యంపై కవ్వింపులకు పాల్పడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి వ్యాఖ్యలు చేశారు. "అమెరికాపై మాకు పెద్ద గా నమ్మకం లేదు. యురేనియం శుద్ధిపై మేమెందుకు వెనక్కి తగ్గాలి. ఒకవేళ మాపై యుద్ధం ప్రకటించినా మేం దాన్ని వదిలేయబోం. ఎందుకంటే మమ్మల్ని శాసించే హక్కు ఎవరికీ లేదు. ఈ ప్రాంతంలో వారి (అమెరికాను ఉద్దేశిస్తూ) సైనిక మోహరింపు మమ్మల్ని భయపెట్టలేదు" అని అరాఘ్చి వ్యాఖ్యానించారు. ఇక, అమెరికాతో చర్చల గురించి తమ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలైన చైనా, రష్యాను కూడా సంప్రదిస్తున్నట్లు ఇరాన్ మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మిగతా 9లో..

సింగరేణిని రక్షించేది
భాజపా మాత్రమే

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

గోదావరిఖని(జనంసాక్షి): సింగరేణి సంస్థ అప్పుల ఊబిలో విలవిలాడుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరిఖనిలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మిగతా 2లో..

రెండేళ్ల తరువాత మళ్లీ అధికారం మాదే

- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
- భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

జయశంకర్ భూపాలపల్లి(జనంసాక్షి): రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10.02.2026

‘సర్’ కొనసాగాల్సిందే..

ఈసీ ఒక్క అవకాశమూ ఇవ్వలేదని బెంగాల్ సర్కార్ న్యాయస్థానానికి తెలియజేసింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ రాష్ట్రంలో ఓటర్ల దరఖాస్తులు పూర్తి చేయడానికి, డేటాను ఖరారు చేయడానికి గడువును ఒక వారం పొడిగిస్తున్నట్లు వెల్లడించింది.

రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ

డిజిటల్ మోసాలపై సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్దిష్ట ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది.డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్బీఐ టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

గూండారాజ్యాన్ని మేం ఆమోదించం: సీజేఐ

న్యూఢిల్లీ(జనంసాక్షి):గూండారాజ్యం ఆమోదయోగ్యం కాదు అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో ఓ న్యాయవాదిపై జరిగిన దాడి కేసులో సుప్రీం(వీజూతీవఎవ అనీబీతీబి) ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ న్యాయవాది దాఖలు చేసిన అత్యవసర పిటీషన్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆశ్రయించాలని కోరింది. ఫిబ్రవరి 7వ తేదీన తీస్ హజారీ కోర్టులో నిందితుడి తరపున వాదిస్తున్న లాయర్‌పై మరో వర్గానికి చెందిన లాయర్, అతని మనుషులు కోర్టులోనే దాడి చేశారు. జడ్జీ ముందునేగా ఆ అటాక్ జరిగింది. కోర్టులో అందరు ఉన్నప్పుడే ఈ ఘటన జరిగినట్లు ఆ న్యాయవాది తన పిటీషన్‌లో పేర్కొన్నారు.చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై స్పందిస్తూ.. జనవరి 7వ తేదీన జరిగిన ఘటన గురించి ఢిల్లీ హైకోర్టు సీజేకు ఇన్ఫార్మ్ చేశారా అని సుప్రీం ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టు సీజేకు లేఖ రాసి, ఆ లేఖను తనకు కూడా పంపమని సుప్రీం సీజే అన్నారు. తొలుత హైకోర్టు చీఫ్ జస్టిస్ దీనిపై స్పందించాలన్నారు. అయితే పరిపాలనా విభాగం చర్యలు తీసుకుంటుదని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. ఇలాంటి గుండారాజ్యం తమకు ఆమోదయోగ్యం కాదు అని, అంటే ఇక్కడ చట్టం విఫలమైనట్లే అని పేర్కొన్నది. తమ పరిధిలో ఉన్న హైకోర్టుకు వెళ్లాలని కోర్టు చెప్పింది.

రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం : హరీశ్

మెదక్(జనంసాక్షి):ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనకాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్సీ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది.నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

నకిలీ కాల్ సెంటర్ల వ్యవహారంపై ఈడీ కొరడా..

హైదరాబాద్(జనంసాక్షి):నకిలీ కాల్ సెంటర్లతో అమెరికన్లను మోసం చేస్తున్న వ్యవహారంలో ఈడీ అధికారులు కొరడా ఝళిపించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు. గతంలో సైబరాబాద్ పోలీసులు, సీబీఐ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేసి ఈమేరకు దర్యాప్తు చేపట్టారు.మహ్మద్ అన్సారి, అకిబ్, వికాస్, దివ్యాంగ్ రావల్, ప్రదీప్ తదితరులు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో నకిలీ కాల్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ సంస్థల అధికారులుగా, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులుగా నటిస్తూ.. ఆ దేశవాసులకు ఫోన్లు చేస్తున్నారు. రుణ బకాయిలు చెల్లించలేదని, పన్ను ఎగవేతకు పాల్పడ్డారని బెదిరిస్తూ.. అమెజాన్ గిఫ్ట్ కార్డులు కొనుగోలు చేయించి, బదిలీ చేయించుకుంటున్నారు. వాటిని క్రిప్టోగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు.

తెలంగాణకేమిచ్చారు?

రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్, బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమికండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

దండాలకు కాలం చెల్లింది

రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు. వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

కవితను జైలుకు పంపి కేటీఆర్, హరీశ్ సీఎం అవుదామనుకుంటున్నారు

కలిసి సంపాదించారు. పంపకాల్లో తేడా వచ్చి కొట్టుకుంటున్నారు

విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కీలక వ్యక్తి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ప్రభాకర్‌రావు 20 నెలలు విదేశాల్లో ఉన్నారని చెప్పారు. ఆయన్ను భారత్‌కు తీసుకురావడానికి కేంద్రం సహకరించలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్‌రావును స్వదేశానికి తీసుకొచ్చామని తెలిపారు. ఆ తర్వాతే కేసు విచారణ వేగవంతమైందన్నారు. జనాభా ప్రాతిపదికన డీమిలిటేషన్‌తో మనకే నష్టం వాటిల్లుతుందని చెప్పారు.తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. అది ఏపీ అంశమని అన్నారు. తెలంగాణలోని అన్ని ఆలయాల్లో విజయ డెయిరీ నెయ్యిని వాడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడుతూ.. కవిత జైలుకు వెళ్తే సీఎం అవుదామని.. హరీశ్, కేటీఆర్ ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. మన ఇంటి బిడ్డను మంచిగా చూసుకుంటే ఈ సమస్యలు ఉండవన్నారు. "మన ఇంటి సమస్యను మనమే పరిష్కరించుకోవాలి. కలిసి సంపాదించారు. పంపకాల్లో తేడా వచ్చి కొట్టుకుంటున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి

పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్,ఫిబ్రవరి9(జనంసాక్షి):
మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసాల చూడాలన్నారు.

సింగరేణిని రక్షించేది భాజపా మాత్రమే

సభలో మాట్లాడారు. "బీఆర్ఎ స్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలం గాణకు అన్యాయం చేశాయి. రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం గత ప్రభుత్వం చేసిందే మీ లేదు. ఇక్కడ ఎరువుల కర్మాగారం, పవర్ ప్రాజెక్టు తెచ్చింది భాజపా. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు పెడుతుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రామగుండంలో భాజపాను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాం. రూ.20వేల కోట్లతో ఎన్టీపీసీని విస్తరిస్తాం. సింగరేణిని రక్షించుకోకపోతే మూతపడే ప్రమాదముంది. కార్మికుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోంది. తెలంగాణలో కారు పంక్చర్ అయింది. ఆ పార్టీలో ఉన్న నాయకులు తలో దారి చూసుకున్నారు. బీఆర్ఎస్‌లో జరిగిన అవినీతిపై కేసీఆర్ కుమార్తె కవిత కూడా చెబుతున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా?కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదు. రౌడీయిజం, గూండాయిజంపై ఆ పార్టీ బతుకుతోంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సింగరేణిని రక్షించేది భాజపా మాత్రమే. కోల్‌బెల్ట్ ప్రాంతంలో కాషాయ జెండా ఎగిరితేనే సింగరేణికి మనుగడ ఉంటుంది. గతంలో బీఆర్ఎస్‌కు చెప్పిన విధంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి. ఈ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం..?

సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొన్నట్లు తెలిపాయి. మరోవైపు, పార్లమెంట్‌లో సోమవారం కూడా సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. విపక్షాల నిరసనలతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. అటు రాజ్యసభలో ఖర్గే ప్రసంగానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

ముగిసిన ప్రచారం

ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్ట్రాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి.ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

11న మున్సిపల్ పరిధిలో సెలవు

ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.

రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగుల గొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్

స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

- ఇద్దరు దుర్మరణం

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 09(జనంసాక్షి) : ట్రాక్టరు స్కూల్ వ్యాను ఢీ కొట్టిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం శ్రీనగర్ ఎక్స్ రోడ్డు వద్ద అన్నారం షరీఫ్ వెళ్ళి వస్తున్న ట్రాక్టర్ మరియు సంగెం మండలం తిగిరాజుపల్లి రోటర్ డ్యాం స్కూల్ కు చెందిన విద్యార్థులతో వస్తున్న బస్సు ఎదురెదురుగా ఢీ కోనడంతో ఇద్దరు అక్కడికక్కడే. దుర్మరణం చెందారు. పదుల సంఖ్యలో విద్యార్థులు మరియు ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణించేవారు గాయపడ్డారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల ఆర్తనాధాలతో ఆ ప్రాంతమంతా మారుమోగుతోంది. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై బి ప్రవీణ్ గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని హాస్పిటల్ కు 108 అంబులెన్స్ లలో తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. ఈ సంఘటనలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ మరియు ట్రాక్టర్ డ్రైవర్ ఇద్దరు మద్యం సేవించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని స్థానిక ఎస్సై తెలిపారు.

సీఎం ప్రతిష్టను దెబ్బతిసే విధంగా వ్యాఖ్యలు చేసిన

కేటీఆర్‌పై ఫిర్యాదు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): సీఎం ప్రతిష్టను దెబ్బతిసే విధంగా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భూపాలపల్లి జిల్లా కార్నర్ మీటింగ్ ప్రసంగంలో ఓటుకు నోటు కేసు ఆధారాల పోరెన్సిక్ ల్యాబ్ లో ఉన్న ఆధారాలను కాలబెట్టాడు అని, పూర్తిగా ఆధారాలు లేకుండా చేసాడని, నిరాధారమైన ఆరోపణలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతిసే విధంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల రామారావు వ్యాఖ్యలు చేశాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసి ఎన్నిక కోడ్ ఉల్లంఘించిన కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేసి రాజకీయ లబ్ధికోసం ఆరోపణలు చేసి ఎన్నికల కోడ్ ఉల్లగించిన కేటీఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, నాయకులు పోతార్ల ప్రేమ్ కుమార్, అప్పల శ్రీనివాస్, లేతకారి రాజబాబు , శ్రీహరి, నోముల నారాయణ, మంతెన సాంబయ్య, ఎడ్ల కిష్టయ్య , అల్లంకొండ కుమార్, జన్ను రాజశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి రూ. 34 లక్షల బీమా అందజేత

హైదరాబాద్, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి అండగా నిలుస్తూ పోలీస్ శాఖ, యాక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా బీమా పరిహారాన్ని అందజేశాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుగా (నెం. 1522) విధులు నిర్వహించిన ఎం. వెంకటేశ్ గతేడాది ఏప్రిల్ 27న జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. హోంగార్డు విభాగంతో యాక్సిస్ బ్యాంక్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, వేతనం అకౌంట్ కలిగిన సిబ్బందికి వర్తించే ప్రమాద బీమా సౌకర్యం కింద రూ. 34 లక్షల పరిహారం మంజూరైంది. డిజిపి కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డిజిపి (హోంగార్డ్స్) స్వాతి లక్రా చేతుల మీదుగా ఈ చెక్కును మృతుడి భార్య కొడిగంటి స్వాతికి అందజేశారు. ఈ సందర్భంగా స్వాతి లక్రా మాట్లాడుతూ.. మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి పోలీసు శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విపత్కర సమయంలో బాధిత కుటుంబానికి సకాలంలో ఆర్థిక సాయం అందించిన యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, బ్యాంక్ ప్రతినిధులు, హోంగార్డ్ రీజియన్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, ఏవో సాయి కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ

- ఎన్నికలు పక్కాగా నిర్వహించాలి
- సిద్దిపేట కలెక్టర్ ఆదేశాలు

సిద్దిపేట, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని స్పష్టం చేశారు. 13 జరిగే కౌంటింగ్ ప్రక్రియలో ఏజంట్లకు పరిమిత పాస్‌లు ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రై డేలను ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ కే. హైమావతి అన్నారు. నేటి సాయంత్రం 5 గంటల నుంచి 11న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు, ఓట్ల లెక్కింపు 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో డ్రై డే గా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో మద్యం, రిటైల్ షాప్స్, బారులు, కల్లు దుకాణాలు అన్ని మూసి ఉంచాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

- సిఎం సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బిజెపి నుంచి రంగంలోకి బిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బిఆర్ఎస్‌లో అంతా తామే అయిన కెటిఆర్, హరీష్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్ఠాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్ళు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకు సాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇచ్‌చార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది.ఆ పార్టీ అభ్యర్థుల తరఫున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

ముగిసిన ప్రచార పర్వం..

- ప్రలోభాలకు తెరలేపిన నాయకులు.
- ఇంటికే మాంసం...డబ్బులు..
- సంఘాల వారీగా దావతులు..



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ముగిసింది.చివరి రోజు అన్ని పార్టీల అభ్యర్థులు,నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారాన్ని హోరెత్తించారు.గడప గడపకు తిరుగుతూ తాము గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించడంతో పాటు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల వైఫల్యాలను వివరించారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు ఏర్పాటుచేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ప్రలోభాలకు తెరలేపిన నాయకులు..

ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల నాయకులు ప్రలోభాలకు తెరలేపారు.ఓటర్ల ఇంటికే మాంసం పంపిణీ విందులు ఏర్పాటు చేస్తున్నారు. యువజన సంఘాలు వివిధ కుల సంఘాలకు ప్రత్యేక పార్టీలను ఏర్పాటు చేస్తూ తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పోలింగ్ కు ఒకరోజు సమయం మాత్రమే ఉండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అన్ని పార్టీల నాయకులు ఓటర్లు తమవైపే ఉన్నారన్న భావనలో ఉన్నారు.అయితే ఓటర్లు అంతిమంగా ఎవరికి పట్టం కడతారో ఆసక్తి నెలకొనగా అభ్యర్థుల్లో ఆందోళన ప్రారంభమైంది. ప్రలోభాల పర్వం ఎంత మేరకు అభ్యర్థులను గట్టెక్కిస్తుందో వేచి చూడాల్సిందే.

ఈపియస్ పెన్షనర్ల ధర్నా

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ లోని బర్కత్ పుర ఈపిఎఫ్ఓ కార్యాలయం ఎదుట ఎంఎన్ రెడ్డి, ఎం నరహరి, ఎం. జనార్ధన్ రెడ్డి, డా ఎల్ అరుణ సుదర్శన్ రెడ్డి, క్రిష్ణారావు, రామక్రుష్ణ ల ఆధ్వర్యంలో ఈపిఎస్ పెన్షనర్లకు కరువభత్యంతో కూడిన కనీస పెన్షన్ రు. 9,000లు చెల్లించాలని పెద్దఎత్తున నినాదాలతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా లోని వై జంక్షన్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణ రెడ్డి, బాల గంగాధర్, టి నరేందర్, ఎం శంకర్ రావుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2014కు ముందు రిటైర్ అయిన వారికి కూడా ఆర్ సి గుప్తా కేసు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లించాలనీ, సంగారెడ్డి పటాన్ చెరువు ఈపిఎఫ్ ఓ కార్యాలయంముందు బి రామారావు, జె వెంకట్ రెడ్డి, దేవేంద్రా చారి ఆధ్వర్యంలో ఈపిఎస్ పెన్షన్ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలనీ , ఖమ్మం లో కె నాగేశ్వర్ రావు ఎల్ గోపీ చంద్ ల ఆధ్వర్యంలో, నిజామాబాద్ లో ఈవిఎల్ నారాయణ, సిర్ప హన్మాండ్లు, నల్గొండలో పి శ్యాంసుందర్ మరియు జిల్లా కమిటీ సభ్యులతో కమీషనర్ ఆఫీస్ ముందు ధర్నా చేయటం జరిగింది. ఆ తరువాత రీజినల్ కమీషనర్ గారికి జ్యూ పెన్షనర్స్ డిమాండ్స్ తో కూడిన మెమోరాండం ఇవ్వటం జరిగింది. వివిధ జిల్లాలలో ధర్నా / నిరసన కార్యక్రమా నిర్వహించి ప్రధాన మంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ద్వారా మెమొరాండం సమర్పించారు. హైదరాబాద్, ఖమ్మం, మేడ్చల్, సంగా రెడ్డి జిల్లాలలో రేపు కూడా ధర్నా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఇతర జిల్లాలలో మంగళవారం ఈ ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.

చిన్నారిపై అత్యాచారం అత్యంత దారుణం

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య...

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పొనగల్లు గ్రామంలో 8 ఏళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటనపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత దారుణమని పేర్కొన్న ఎంపీ, చిన్నారిపై అమానుష ఘటనకు పాల్పడిన శ్రీకాంత్, గణేష్‌లకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను కోరారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు.బాధిత చిన్నారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పాలని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

మెదక్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు

మెదక్, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీ లకు సంబంధించి ఈ నెల 11న జరగనున్న ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గొడవలకు పాల్పడినట్లయితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఇందులో 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు.

బెబ్బులికి కష్టం..

- ఆవాసం కోసం...వలస పయనం
- మహారాష్ట్ర నుంచి సిద్దిపేటకు కాలి నడక
- అక్కడి అడవుల్లో సంచారం

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి): పులి సురక్షితంగా ఉండాలంటే కావాల్సింది అడవి. అడవులు సురక్షితంగా ఉండాలంటే కావాల్సింది పులి. ఈ రెండు ఉంటేనే అటు అడవి ఇటూ పులులు రెండు సురక్షితంగా ఉంటాయి. కానీ ఇక్కడ పరిస్థితి మారిపోతుంది. అడవులు రాను రాను నరికివేత కారణంగా అడవిలో జీవిస్తున్న పెద్ద పులులకు వాటికి కావాల్సిన ఆహారం దొరక్కుండా పోవడమే. అటు అడవులు లేక ఇటు ఉండడానికి ఆవాస ప్రాంతాలు కానరాక పెద్ద పులులకు కష్టం వచ్చి పడింది. దీంతో పులులు ఆవాసం కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. వాటి గమ్య స్థానాలను వదిలి వేరే రాష్ట్రాలకు వందల కిలోమీటర్ల మేర పయనం అవుతున్నాయి. వాటికి కావాల్సిన ఆవాస ప్రాంతం కనబడే వరకు నడక కొనసాగిస్తున్నాయి.

దీంతో ఎప్పుడు కనిపించని ప్రాంతాల్లో ఇప్పుడు పులులు కనిపించడం ఆసక్తిగా మారింది. పులి ప్రయాణం చేసే సందర్భాల్లో కొంత మంది మనుషులకు అది కనిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. మరి కొంతమంది ఎప్పుడు చూడని పులి ఇప్పుడు కళ్ళముందు కనిపించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక దిక్కు భయం, మరోపక్క సంతోషం నెలకొంది. కానీ పులికి మాత్రం కష్టంగా మారుతుంది. వాటికి కావలసిన ఆవాస ప్రాంతాలు కానరాక అష్ట కష్టాలు పడుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు కూత వేటు దూరంలో ఉన్న మహారాష్ట్రలో ఉన్న టైగర్ రిజర్వ్ అభయారణ్యం లో ఉన్న పులులు అప్పుడప్పుడు జిల్లాలో కాకుండా కవ్వాల్, నిర్మల్, బెజ్జూర్, కాగజనగర్ లోని పెంచికల్ పేట అడవుల్లో సంచరిస్తుంటాయి. ఐతె కొన్ని సందర్భాల్లో పులి నివసిస్తున్న ప్రాంతం వద్ద వాటి ఆవాసాలు ధ్వంసం అవ్వడం, అడవులు కనుమరుగవ్వడం, అవి ఉండే చోట మానవ సంచారం వంటి కదలికల కారణాల వల్ల పులి ప్రాంతం వదిలి అడవులు, ఆవాసాలు ఎక్కడ దొరుకుతాయో వెతికే పనిలో పడుతు న్నాయి. కొద్ది రోజులనుంచి సిద్దిపేట జిల్లా అడవుల్లో ఇదే జరుగుతుంది. మహారాష్ట్రా నుంచి ఓ పెద్ద పులి అక్కడి అడవుల్లో సంచరిస్తూ పలువురి కంట పడడంతో అమ్మో పెద్ద పులి అని ప్రజలు చర్చించుకునే సందర్భం నెలకొంది. ఈ ప్రాంతంలో గతంలో ఎన్నడూ కనిపించని పులి ఇప్పుడు కనిపించడం ఏంటని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. అదే వాటికి కావాల్సిన ప్రాంతంలో అడవులు, ఆవాస ప్రాంతాలు, విధ్వంసం కాకుండా ఉంటే పులి ఇంత దూరం కిలోమీటర్ల దూరం వలస వచ్చే అవకాశమే లేదు. మానవ తప్పిదాల వల్ల అడవులు దెబ్బ తింటుశీడడం, అడవుల్లో జీవిం చే జీవరాశులకు అక్కడ ముప్పు పొంచి ఉండడం కారణంచేత అడవులను వదిలి వేస్తు న్నాయి. దీంతో వన్య ప్రాణులు, పెద్ద పులు లకు ఇటు వంటి వలస కష్టాలు ఏర్పడి అవి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్న పరిస్థితి వచ్చింది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 ఫిబ్రవరి 2026

మున్సిపల్ ఎన్నికలకు ముందే
గెలిచిన బహుజనవాదం

"ఎనకే ఎనకే ఎన్నాళ్లు నీ ఉనికిని చాటగా బయలెళ్ల.." "రా కదలిరా రా.. ఏకమై కదలిరా"...అంటూ తెలంగాణలో మారుమోగిన పాటలు బహుజనవర్గాల్లో భూకంపాన్ని సృష్టించాయి. తరతరాలుగా అణచివేయబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో మహనీయుల ఆశయాలను రగిలిస్తూ, "తెలంగాణ గడ్డపై తమ వాటాను" అడిగిన ఈ పాటలకు రూపం ఇచ్చిన ఆధునిక బహుజన నాయకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్. ఆయన ఉద్యమజ్వాల మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బహుజనుల గెలుపుకు, నేడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల కేటాయింపుకు కారణమైంది. ఇది స్వరాజ్య నిర్మాణానికి వేయబడుతున్న పునాది రాళ్లు.

ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ఇవి ప్రజల ఆకాంక్షలు, ఆశలు, ప్రతిబింబించే శక్తివంతమైన సాధనం. ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే, సమాజంలోని అన్ని వర్గాలకు తగిన ప్రాతినిత్యం లభించాలి. రాజ్యాంగం వచ్చి 77 ఏళ్ళు దాటినా జనాభాలో అధిక భాగాన్ని కలిగిన వెనుకబడిన తరగతులు(ఓబీసీ) ఇప్పటికీ రాజకీయంగా తగిన వాటా పొందలేకపోతున్నారు. రాజ్యాంగపరంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, ఓబీసీలకు మాత్రం వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా సీట్లు కేటాయించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి తీసుకురావడం జరిగింది. ఇది కేవలం తూతూ మంత్రంగా ఒక బిల్లు చేయడం, జీవో విడుదల చేయడం వరకే పరిమితమైంది. ఇది సైతం న్యాయస్థానంలో నిలబడలేకపోయింది. చివరకు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అంశాన్ని పక్కన పెట్టి స్థానిక సంస్థలు ఎన్నికలను వెళ్ళింది. ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపై నిలిచాయి. ఏ పార్టీ కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజకీయ సంకల్పం చూపలేదు. బీసీలను ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించుకోవడమే తప్ప, అధికార భాగస్వామ్యాన్ని ఇవ్వాలనే మనసు ఎవరికీ లేదని రుజువైంది.

ఎన్నికలకు ముందే గెలిచిన బహుజన వాదం.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను పార్టీలన్నీ పక్కన పెట్టడంతో... నికార్సైన బీసీ ఉద్యమం బయలుదేరింది. ఈ ఉద్యమంలో బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని బీసీ ఎస్సీ ఎస్టీల విముక్తి ఉద్యమ సారథి డాక్టర్ విశారదన్ మహారాజ్ పోరాటం విప్లవాత్మక మార్పుకు నాంది పలికింది. ఎవరెంతో వారికి అంత వాటా అనే మాన్యవార్ కాన్సిరాం నినాదం మరోసారి మార్మోగించాడు. ఈ నినాదంతో జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్తో వేలాది మంది బహుజనులను రోడ్లపైకి వచ్చేలా చేసింది. అయినప్పటికీ అగ్రకుల పార్టీలన్నీ బీసీ రిజర్వేషన్ల అంశం పక్కన పెట్టి పంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్నాయి. బహుజనులంతా ఏకమై ఓట్లతో సమాధానం చెప్పారు. ఈ ఎన్నికల్లో గిరిగిన తండాలను మినహాయిస్తే...జనరల్ స్థానాల్లో బీసీలు 50 శాతంపైగా గెలిచారు. మొత్తం బీసీ ఎస్సీ ఎస్టీలు 86.4 శాతం గెలవడం అతిపెద్ద సామాజిక విజయం. ఈ విజయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అన్ని రాజకీయ పార్టీలను కలవరపెట్టింది. ఇది పార్టీల దయ వల్ల కాదు, ప్రజల ఐక్యత, చైతన్యం, స్వీయ రాజకీయ అవగాహన వల్ల సాధించిన విజయం. ఈ ఫలితమే బహుజన శక్తి ఎంత ప్రభావవంతమో రాజకీయ పార్టీలకు అర్థమయ్యేలా చేసింది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బహుజనుల ప్రాధాన్యతను గుర్తుచేసేలా చేసాయి. ఈ ఎన్నికలకు ముందు బీసీ రిజర్వేషన్ల గురించి డాక్టర్ విశారదన్ మహారాజ్ వరంగల్ కేంద్రంగా నిర్వహించిన ధర్నా బీసీ వాటాను నొక్కి చెప్పింది. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు ఒక్కసారిగా తమ వైఖరిని మార్చుకున్నాయి. ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకే అత్యధిక ప్రాధాన్యమిచ్చాయి. బీసీలకు 50 శాతం కంటే ఎక్కువ టికెట్లు కేటాయించారు. పార్టీలన్నీ బీసీ ఎస్సీ ఎస్టీలకు కలిపి దాదాపు 80 శాతంపైగా టికెట్స్ ఇవ్వడం జరిగింది. అధికార కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశాయి. కాంగ్రెస్ పార్టీ 53.71శాతం సీట్లను బీసీలకు కేటాయించగా, విపక్ష బీఆర్ఎస్ కూడా దాదాపు 53.79 శాతం బీసీలను రంగంలోకి దించింది. ఇక బీజేపీ.. కాస్త తక్కువగా 49.89 శాతం సీట్లను బీసీలకు కేటాయించింది. ఇదిలా ఉండగా.. బీసీల తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పాలక, విపక్ష పార్టీలు రెండూ సమానంగా కేటాయించారు. ఈ సీట్ల సమాన కేటాయింపును పరిశీలిస్తే అగ్రకుల పార్టీలన్నీ వాట్సప్ గ్రూపులో మాట్లాడుకొని టికెట్లు ఇచ్చినట్టుగా ఉన్నాయి. వారంతా ఏకమై రాజకీయం చేస్తున్నారనీ అర్థమవుతుంది. ఈ మార్పు బహుజనులకు న్యాయం చేయాలనే నిజమైన చిత్తశుద్ధితో కాదు, ఆ పార్టీలు రాజకీయ నష్టాన్ని తప్పించుకోవాలనే భయంతోనే అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇది ఎన్నికలకు ముందే బహుజన వాదం గెలిచినట్టే.

భవిష్యత్తు ఎన్నికల్లో బహుజనులే కీలకం

నేడు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అధికారికంగా అమలు కాకపోయినప్పటికీ మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీలకు మెజారిటీ టికెట్లు కేటాయించారు. ఇప్పటికే స్థానిక సంస్థల్లో 86 శాతం బహుజనులు గెలిచారు. ఈ గెలుపుకు గల ప్రధాన కారణం...బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఒక కారణమైతే...మరో కారణం బీసీ ఎస్సీ ఎస్టీల విముక్తి సారథి డాక్టర్ విశారదన్ మహారాజ్ కొనసాగుతున్న లక్ష కిలోమీటర్ల "మా భూమి" రథయాత్ర కీలకపాత్ర పోషించింది. ఈ యాత్ర ద్వారా అగ్రకుల కబంధహస్తాల కింద నలిగిపోతున్న తెలంగాణ రాజకీయాలను ప్రశ్నించాడు. మేమంతో మాకంత వాటా అని గర్జిస్తూ బహుజన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించాడు. గతంలో 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ద్వారా సబ్బండ కులాల్లో రాజకీయ స్పృహ రగిలించాడు. ఈ చైతన్యం మొన్న స్థానిక సంస్థల్లో, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించాయి. ఇది ఏ ఒక్క పార్టీ యొక్క ఔదార్యం కాదు, బహుజన వాదం తెచ్చిన రాజకీయ భూకంపమే. ఇప్పుడు బహుజన సమాజాన్ని విస్మరించి ఇక రాజకీయాలు నడవవని పార్టీలకు అర్థమైంది. తెలంగాణ రాష్ట్రంలో బహుజన వాదం ఇప్పుడు డిమాండ్ స్థాయిని దాటి, రాజకీయ అజెండాగా మారింది. ఇది బీసీ ఎస్సీ ఎస్టీల సంఘటిత ఉద్యమాల విజయం. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఏవైనా కావొచ్చు. కానీ టికెట్ల కేటాయింపులోనే బహుజన వాదం సాధించిన ఈ విజయం, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను కొత్త దిశగా మలిచే శక్తిగా మారనుంది. భవిష్యత్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు ఉప్పెనలాగా ఎగిసిపడే అవకాశం లేకపోలేదు.

సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428

ప్రజల గొంతుకగా నిలిచిన కవిస్వరం నీలా జంగయ్య

తెలుగు సాహిత్య చరిత్రలో ప్రజాజీవితాన్ని తన కవిత్వం ద్వారా నేరుగా పలికించిన కవులు అరుదు. అటువంటి అరుదైన కవుల్లో నీలా జంగయ్య ఒకరు. ఆయన కవిత్వం అలంకారాల ఆర్భాటం కాదు, అది మట్టివాసనతో నిండిన జీవనానుభవాల ప్రతిధ్వని. పదాల మెరుపుకన్నా అనుభవాల లోతును విశ్వసించిన కవి ఆయన. సామాన్య మనిషి కన్నీరు, కష్టజీవి ఆవేదన, గ్రామీణ జీవనపు సహజ సౌందర్యం, ఇవన్నీ ఆయన కవిత్వంలో ఎలాంటి కృత్రిమత లేకుండా సహజంగా కలిసి ప్రవహిస్తాయి. ఆయన కవితలు చదువుతుంటే అవి రాసినవిగా కాక, జీవించబడిన అనుభూతులుగా అనిపిస్తాయి.

నీలా జంగయ్య నల్లగొండ జిల్లా దేవరకొండ లోని ఇదంపల్లి గ్రామంలో 1939 సంవత్సరం ఫిబ్రవరి 9న రాములమ్మ–రాజయ్యలకు జన్మించాడు. నీలా జంగయ్య జీవితం ఒక కవికి అవసరమైన అనుభవాల పాఠశాల లాంటిది. పేదరికం, నిరంతర శ్రమ, సామాజిక అసమానతలను దగ్గరగా చూసిన జీవితం ఆయనకు కవిత్వాన్ని ఒక కళారూపంగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక ఆయుధంగా మలిచింది. చిన్ననాటి అనుభవాల నుంచి జీవితాంతం ఎదుర్కొన్న సంఘర్షణల వరకు అన్నీ ఆయన కవిత్వానికి మూలాధారాలయ్యాయి. అందుకే ఆయన రచనలు చదివినప్పుడు అవి కేవలం పద్యాలు లేదా భావవ్యక్తీకరణలు మాత్రమేగాక, కాలాన్ని ప్రతిబింబించే జీవన సత్యాలుగా మన ముందుకు నిలుస్తాయి.

ప్రజాజీవితమే కవిత్వానికి మూలం:

నీలా జంగయ్య కవిత్వం యొక్క ప్రధాన బలం–ప్రజాజీవితంతో ఆయనకు ఉన్న విడదీయలేని అనుబంధం. ఆయన కవిత్వం పుస్తకాల గదుల్లో పుట్టినది కాదు, పొలాల మధ్య,పనిముట్ల శబ్దాల మధ్య, పేదల ఊపిరిలోంచి పుట్టినది. రైతు,కూలీ,దళితుడు,వెనుకబడిన వర్గాల మనుషులు ఆయన కవితల్లో అలంకారార్థపు పాత్రలు కారు; వారు జీవించే మనుషులే,బాధతో శ్వాసించే మనుషులే. వారి ఆకలి, అవమానం,దోపిడీ, నిరాశ–అన్నీ ఆయన కవిత్వంలో ఎలాంటి ముసుగు లేకుండా ప్రత్యక్షంగా దర్శనమిస్తాయి.

అయినప్పటికీ ఆ కవిత్వం కేవలం వేదనతోనే ముగియదు; అన్ని అవమానాల మధ్య కూడా ఆశను వదలని మనస్తత్వాన్ని,జీవించాలనే తపనను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

ఆయన భాష సూటిగా ఉంటుంది. క్లిష్టత లేదు, కృత్రిమత లేదు. ఆర్భాటపు అలంకారాల కోసం వెతకని భాష అది. గ్రామీణ తెలుగు పలుకుబడులు, సహజ నుడికారాలు, జీవనంలో నిత్యం వినిపించే మాటలు ఆయన కవిత్వానికి ప్రాణం పోస్తాయి. ఈ భాషా స్వచ్ఛత వల్లే ఆయన కవితలు చదువరికి వెంటనే చేరువవుతాయి. చదువుతుంటే అవి చదువుతున్నట్టుగా కాకుండా,ఎవరో మన ముందే మాట్లాడుతున్నట్టుగా అనిపిస్తాయి. అందుకే నీలా జంగయ్య కవిత్వం చదువరి గుండెల్లో నిలిచిపోతుంది– కాలాన్ని దాటి నిలిచే ప్రజాకవిత్వంగా మారుతుంది.

సాహిత్యంలో సామాజిక చైతన్యం:

నీలా జంగయ్య కవిత్వం కేవలం వ్యక్తిగత అనుభూతుల వ్యక్తీకరణకే పరిమితం కాదు.అది సమాజపు లోతుల్లో దాగి ఉన్న అసమానతలను వెలికి తీసే, సామాజిక చైతన్యాన్ని రగిలించే కవిత్వం.ఆయన కవితల్లో వ్యక్తి బాధ ఒక వ్యక్తి సమస్యగా నిలవదు; అది సమాజపు వైఫల్యంగా మారుతుంది.

సామాజిక అన్యాయం, ఆర్థిక దోపిడీ, సామాజిక అసమానతలపై ప్రశ్నలు సంధిస్తూ, మానవీయ విలువలు, సమానత్వం, శ్రమకు విలువ వంటి సిద్ధాంతాలను ప్రజల్లో నాటిన ఆయన కవిత్వం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.ఆ ప్రశ్నలు నినాదాలుగా కాకుండా,అనుభవాల రూపంలో మన ముందుకు వస్తాయి.అందుకే అవి చదువరిని బలవంతంగా ఒప్పించవు; ఆలోచింపజేస్తాయి.

నీలా జంగయ్య ప్రత్యేకత ఏమిటంటే,ఆయన సామాజిక విమర్శ ఉపదేశకత్వంలోకి జారదు. ఎక్కడా బోధన ధ్వని వినిపించదు. ఆయన చూసిన, అనుభవించిన జీవనసత్యాలే కవిత్వంగా రూపుదిద్దుకుంటాయి. ఒక కూలీ చెమటలో, ఒక రైతు నిరాశలో, ఒక దళితుడి మౌనంలో దాగి ఉన్న ప్రశ్నలే ఆయన కవితల్లో స్వరాలుగా మారుతాయి.ఈ సహజత్వమే ఆయన కవిత్వానికి విశ్వసనీయతను, శక్తిని ఇస్తుంది.

ప్రగతిశీల భావజాలం ఆయన రచనలలో ఎక్కడో అంటించబడిన సిద్ధాంతంగా కాకుండా, జీవనానుభవాల నుంచి సహజంగా ప్రవహిస్తుంది. సామాజిక న్యాయం, మానవ గౌరవం, శ్రమకు విలువ–ఇవి ఆయన కవిత్వానికి కేంద్రబిందువులు. ఆయన కవితలు చదివితే సమానత్వం ఒక నినాదంలా కాకుండా, మానవీయ అవసరంలా అనిపిస్తుంది. అదే సమయంలో ఆయన కవిత్వం ఆశను కూడా వదలదు. మార్పు సాధ్యమే అన్న విశ్వాసాన్ని, పోరాటం అవసరమే అన్న చైతన్యాన్ని మెల్లగా మనలో నాటుతుంది. అందుకే నీలా జంగయ్య కవిత్వం ఒక నిర్దిష్ట కాలానికి మాత్రమే పరిమితం కాదు. అది ప్రతి కాలంలోనూ సమాజాన్ని ప్రశ్నించే శక్తిని కలిగి ఉంటుంది. వ్యవస్థ మారినా, సమస్యల రూపాలు మారినా, మానవ గౌరవం కోసం సాగే పోరాటం ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఆ శాశ్వత సత్యాలను పలికించగలగడమే నీలా జంగయ్య కవిత్వాన్ని కాలాతీతంగా నిలబెట్టింది.

కవిత్వంలో కళాత్మకత : సామాజిక బాధ్యతతో పాటు కళాత్మకతను సమన్వయం చేయడంలో నీలా జంగయ్య ప్రత్యేక స్థానం సంపాదించారు. సామాజిక చైతన్యాన్ని వ్యక్తపరచే క్రమంలో కళను త్యాగం చేయని కవి ఆయన. భావం కోసం శిల్పాన్ని నిర్లక్ష్యం చేయని, అలాగే శిల్పం కోసం భావాన్ని బలహీనపరచని సమతుల్యత ఆయన కవిత్వంలో సహజంగా ప్రతిఫలిస్తుంది. సామాజిక సమస్యలపై స్పందిస్తూ కూడా ఆయన కవిత్వం కేవలం ప్రతిఘటనగా మిగలదు; అది సాహిత్యంగా వికసిస్తుంది. అందుకే ఆయన కవితలు ఒకవైపు పాఠకుణ్ణి ఆలోచింపజేస్తూనే, మరోవైపు సౌందర్యానుభూతిని కూడా అందిస్తాయి.

నీలా జంగయ్య కవిత్వంలో ప్రకృతి ఒక నేపథ్యంగా కాకుండా, ఒక జీవంత పాత్రలా దర్శనమిస్తుంది. నేల, వాన, చెట్టు, ఎండ–ఇవి కేవలం ప్రకృతి దృశ్యాలు మాత్రమే కావు, మానవ జీవితానికి అద్దంలా నిలుస్తాయి. ఎండలో కాలిపోయే నేలలో శ్రమజీవి జీవితపు కఠోర వాస్తవం కనిపిస్తుంది; వానలో పునరుత్థానం, ఆశాభావం ప్రతిఫలిస్తాయి; చెట్టులో నిలకడ, త్యాగం, ఆశ్రయం వంటి మానవీయ విలువలు ప్రతీకాత్మకంగా అవతరిస్తాయి. ఈ ప్రకృతి బింబాలు మానవ అనుభవాలతో ముడిపడి కవిత్వాన్ని మరింత సజీవంగా, భావపూర్ణంగా మారుస్తాయి. ఈ కళాత్మకత వల్లే నీలా జంగయ్య కవిత్వం కేవలం సందేశాన్ని మోసుకెళ్లే సాధనంగా పరిమితం కాదు. అది చదువరిని అనుభూతి స్థాయికి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆలోచనకు, చైతన్యానికి దారి తీస్తుంది. సామాజిక బాధ్యత, కళాత్మక సౌందర్యం–ఈ రెండింటి సమన్వయమే నీలా జంగయ్యను సమకాలీన ప్రజాకవిత్వంలో ఒక విశిష్ట స్థానంలో నిలబెడుతుంది. ఆయన కవిత్వం ఆలోచనకు పదును పెడుతూనే, సాహిత్యానికి సౌందర్యాన్ని అందించిన అరుదైన సాధనగా నిలుస్తుంది.

కాలాన్ని దాటిన కవిత్వం: నీలా జంగయ్య కవిత్వాన్ని చదవడం అంటే ఒక కవి జీవితాన్ని మాత్రమే కాదు, ఒక మనిషి జీవించిన కాలాన్ని చదవడం లాంటిది. ఆయన కవితలు మనలను కేవలం ఆలోచింపజేయవు; మనసును కలచివేస్తాయి, అంతరాత్మను ప్రశ్నిస్తాయి. అవి మనకు తెలిసిన వాస్తవాలను కొత్తగా చూపిస్తాయి, మనం అలవాటుపడ్డ అన్యాయాలపై తిరిగి ఆలోచించమంటాయి. అందుకే ఆయన కవిత్వం కాలాన్ని దాటి ఈ రోజుకీ సమకాలీనంగా నిలుస్తోంది.నీలా జంగయ్య జయంతి సందర్భంగా ఆయన సాహిత్యాన్ని స్మరించుకోవడం అంటే ఒక కవిని మాత్రమే కాదు, ఒక బాధ్యతను స్మరించుకోవడమే. ప్రజల గొంతుకను నిలబెట్టడం, శ్రమకు గౌరవం ఇవ్వడం, మనిషిని మనిషిగా చూడడం–ఈ విలువలను సజీవంగా ఉంచే ప్రయత్నమే అది. కాలాలు మారినా, వ్యవస్థలు రూపాంతరం చెందినా, మానవ గౌరవం కోసం సాగిన ఆయన కవిత్వపు పోరాటం ఎప్పటికీ అపరిచితమవదు.

తెలుగు సాహిత్యంలో నీలా జంగయ్య పేరు ఒక అధ్యాయంగా మాత్రమే మిగలదు, అది ఒక నిరంతర సంభాషణగా కొనసాగుతుంది. ప్రజల జీవితం ఉన్నంతకాలం, వారి బాధ–ఆశల మధ్య సాగిన ఈ కవిత్వం కూడా నిలిచే ఉంటుంది. ప్రజల గొంతుకగా నిలిచిన ఈ కవిస్వరము తరతరాల పాఠకులను చైతన్యపరుస్తూనే ఉంటుంది. అదే నీలా జంగయ్య సాహిత్యానికి లభించిన చిరస్థాయిత్వం–కాలాన్ని దాటి, మనసులను కదిలిస్తూ కొనసాగుతున్న ప్రజాకవిత్వపు సజీవ వారసత్వం.

డాక్టర్ బి.రాజు
తెలుగు అధ్యాపకులు
గుర్రాల గొంది
చరవాణి : 9966669313

ప్రాచీన భారతీయ కుటుంబ వ్యవస్థ - మానవ సంబంధాలు

భారతీయ సమాజ చరిత్రను పరిశీలిస్తే కుటుంబ వ్యవస్థ కేవలం వ్యక్తుల సమాహారంగా కాకుండా ఒక విలువల నిర్మాణంగా రూపుదిద్దుకున్నట్టు స్పష్టంగా తెలుస్తుంది. ప్రాచీన కాలంలో కుటుంబం సామాజిక నియంత్రణ వ్యవస్థగా పనిచేసింది. వ్యక్తి ఆలోచనలు, ప్రవర్తన, ఆశలు కుటుంబ పరిమితులలోనే రూపుదిద్దుకునేవి. వేదకాలం నుంచి మహాజనపద దశ వరకూ కుటుంబ సంబంధాలలో విశ్వాస స్థాయి సుమారు 85% పైగా ఉన్నట్టు సామాజిక మానవ శాస్త్ర పరిశోధనలు సూచిస్తున్నాయి. అప్పట్లో ఆస్తి కంటే సంబంధాలకు ఎక్కువ విలువ ఉండేది. వ్యక్తిగత లాభం కన్నా సామూహిక గౌరవం ప్రధానంగా పరిగణించబడేది.

సుమారు 500 నుంచి 1000 మధ్యకాలంలో భారతీయ సమాజంలో కుటుంబం ఒక శిక్షణా కేంద్రంగా మారింది. పిల్లలు నైతిక విలువలను కుటుంబంలోనే నేర్చుకునేవారు. ఈ దశలో మానవ సంబంధాల బలం సుమారు 80% గా కొనసాగింది. కుటుంబ పెద్ద మాటకు చట్టం కంటే ఎక్కువ బలం ఉండేది. సామాజిక శిక్షలు చట్టాలకన్నా ప్రభావవంతంగా పనిచేశాయి.

1000 నుంచి 1700 మధ్యకాలంలో రాజకీయ అస్థిరత ఉన్నా కుటుంబ వ్యవస్థ బలంగా నిలిచింది. భూస్వామ్య వ్యవస్థ ప్రభావం పెరిగినా కుటుంబం సామాజిక భద్రతా కవచంగా పనిచేసింది. ఆస్తి ఉన్నా లేకున్నా కుటుంబ సభ్యుల మధ్య పరస్పర ఆధారితత్వం కొనసాగింది. ఈ దశలో మానవ సంబంధాల నాణ్యత సుమారు 75% గా అంచనా వేయవచ్చు. విభేదాలు ఉన్నా హింస అరుదుగా కనిపించేది.

1750 నుంచి 1857 వరకూ వలస పాలన ప్రభావంతో భారతీయ సమాజంలో మార్పులు మొదలయ్యాయి. పట్టణ జీవనం ప్రారంభమైంది. ఉద్యోగ కేంద్రిత జీవితం రూపుదిద్దుకుంది. అయినా కుటుంబ బంధాలు పూర్తిగా తెగిపోలేదు. ఈ దశలో సంబంధాల స్థాయి సుమారు 70% గా కొనసాగింది. కుటుంబం వ్యక్తికి భావోద్వేగ రక్షణగా నిలిచింది.

1857 నుంచి 1947 వరకూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో త్యాగ భావన కుటుంబ వ్యవస్థను ఒకటిగా ఉంచింది. ఆర్థిక కష్టాలు ఉన్నా పరస్పర సహకారం కనిపించింది. ఈ దశలో మానవ సంబంధాల స్థాయి సుమారు 65% గా కొనసాగింది. కుటుంబ గౌరవం వ్యక్తిగత ప్రయోజనాల కంటే ఎక్కువగా భావించబడింది.

1947 తరువాత 1965 వరకూ స్వాతంత్ర్యానంతర పునర్నిర్మాణ దశలో కుటుంబ వ్యవస్థ స్థిరంగా కొనసాగింది. ప్రభుత్వ రంగ ఉద్యోగాలు జీవన భద్రతను కల్పించాయి. ఉమ్మడి కుటుంబాలు విస్తృతంగా కొనసాగాయి. ఈ దశలో మానవ సంబంధాల విశ్వాస స్థాయి సుమారు 60% గా ఉంది. తరం మధ్య అనుసంధానం ఇంకా బలంగానే ఉండేది.

1965 నుంచి 1980 మధ్యకాలంలో పట్టణీకరణ వేగం పెరిగింది. చదువు ప్రాధాన్యం పొందింది. అయినా కుటుంబ నియంత్రణ పూర్తిగా తగ్గలేదు. ఈ దశలో సంబంధాల స్థాయి సుమారు 55% కు తగ్గింది. వ్యక్తిగత ఆశలు కుటుంబ పరిమితులను మించటం ప్రారంభమయ్యాయి.

1980 నుంచి 1990 వరకూ ఆర్థిక ఒత్తిళ్లు పెరిగాయి. ఉద్యోగ పోటీ తీవ్రమైంది. కుటుంబంలో ఆర్థిక పాత్రలపై ఘర్షణలు మొదలయ్యాయి. ఈ దశలో మానవ సంబంధాల నాణ్యత సుమారు 50% కు చేరింది. భావోద్వేగ బంధాల స్థానంలో ఆర్థిక పాత్రలు కీలకంగా మారాయి.

1991 తరువాత ఆర్థిక స్వేచ్ఛాకరణ భారతీయ సమాజ స్వరూపాన్ని వేగంగా మార్చింది. వినియోగవాద ధోరణి కుటుంబ జీవనంలోకి ప్రవేశించింది. సంపాదనే ప్రధాన విలువగా మారింది. ఆస్తి కుటుంబ సంబంధాల కేంద్రంగా నిలిచింది. ఈ దశలో మానవ సంబంధాల స్థాయి సుమారు 40% కు పడిపోయింది. అన్న తమ్ముడు మధ్య ఆస్తి వివాదాలు సాధారణమయ్యాయి.

2000 నుంచి 2010 మధ్యకాలంలో సాంకేతిక విప్లవం కుటుంబ సంబంధాలను మరింత బలహీనపరిచింది. మొబైల్ జీవనం భావోద్వేగ సంభాషణను తగ్గించింది. కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో ఉన్నా మానసికంగా దూరమయ్యారు. ఈ దశలో సంబంధాల నాణ్యత సుమారు 30% కు చేరింది. అనుమానం కుటుంబ జీవనంలో భాగంగా మారింది.

2010 నుంచి 2016 వరకూ కుటుంబ వ్యవస్థలో అస్థిరత తీవ్రతరమైంది. విడాకులు పెరిగాయి. దాంపత్య విశ్వాసం తగ్గింది. కుటుంబం భద్రతా కవచంగా కాకుండా ఒత్తిడి కేంద్రంగా మారింది. ఈ దశలో మానవ సంబంధాల స్థాయి సుమారు 25% గా అంచనా వేయవచ్చు.

2016 నుంచి 2026 వరకూ భారతీయ కుటుంబ వ్యవస్థ తీవ్రమైన సంక్షోభ దశలోకి ప్రవేశించింది. ఆస్తి కోసం తల్లి తండ్రిపై హింసకు పాల్పడే ఘటనలు కనిపిస్తున్నాయి. అన్న తమ్ముడి మధ్య హత్యలు జరుగుతున్నాయి. భర్తలపై భార్యలు ప్రియుడితో కలిసి హత్యలకు పాల్పడిన సంఘటనలు తరచుగా వార్తలుగా మారాయి. ఈ దశలో మానవ సంబంధాల విశ్వాస స్థాయి సుమారు 20% కన్నా తక్కువకు పడిపోయింది. కుటుంబం రక్షణ కవచం కాకుండా ప్రమాద ప్రాంతంగా మారుతోంది.

ఈ పరిస్థితులకు మూలకారణాలుగా ఆర్థిక ఒత్తిళ్లు, నైతిక విద్య లోపం, చట్టాల పట్ల భయం తగ్గిపోవటం, మీడియా సంచలన ధోరణి గుర్తించవచ్చు. సంబంధాలు శాశ్వత

బంధాలుగా కాకుండా తాత్కాలిక ఒప్పందాలుగా మారుతున్నాయి. వ్యక్తిగత స్వేచ్ఛను బాధ్యతల నుంచి వేరు చేయటం ఈ సంక్షోభాన్ని మరింత పెంచుతోంది.

ఈ ధోరణులు అదుపులోకి రాకపోతే 2050 నాటికి భారతీయ సమాజంలో మానవ సంబంధాల స్థాయి 10% కన్నా తక్కువకు చేరే ప్రమాదం ఉంది. కుటుంబ వ్యవస్థ చట్టపరమైన నిర్మాణంగా మాత్రమే మిగిలే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వృద్ధుల నిర్లక్ష్యం సాధారణమవుతుంది. పిల్లల భావోద్వేగ అస్థిరత సామాజిక సమస్యగా మారుతుంది. సమాజం మొత్తం అనుమానాల వలయంలో చిక్కుకునే పరిస్థితి ఏర్పడుతుంది.అయితే ఈ దృశ్యం తప్పనిసరి కాదు. 2026 నాటి సంక్షోభాన్ని ఒక చారిత్రక హెచ్చరికగా తీసుకుంటే పునర్నిర్మాణానికి అవకాశం ఉంది. కుటుంబ విలువలను తిరిగి సామాజిక చర్చలోకి తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో నైతిక బాధ్యతను జీవన నైపుణ్యంగా ప్రవేశపెట్టాలి. చట్టాల అమలు వేగవంతం కావాలి. మీడియా సామాజిక బాధ్యతను స్వీకరించాలి.

ప్రాచీన కాలంలో 85% స్థాయిలో ఉన్న మానవ సంబంధాల బలం 2026 నాటికి 20% లోపలికి పడిపోయిన ఈ ప్రయాణం భారతీయ సమాజానికి ఆత్మపరిశీలన అవసరమని స్పష్టం చేస్తోంది. ఇప్పుడే చర్యలు ప్రారంభిస్తే 2050 నాటికి మానవీయ విలువలతో కూడిన సమతుల్య కుటుంబ వ్యవస్థను తిరిగి నిర్మించటం సాధ్యం. మానవత్వాన్ని కేంద్రంగా పెట్టుకున్నప్పుడే భారతీయ సమాజం తన అసలైన ఆత్మను తిరిగి పొందగలదు.

2.భారతీయ కుటుంబ వ్యవస్థ భవిష్యత్తు : భారతీయ కుటుంబ వ్యవస్థలో ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు కేవలం సామాజిక మార్పుల ఫలితంగా మాత్రమే చూడ లేము. ఇవి ఒక దీర్ఘకాలిక విలువల క్షీణతకు ప్రతిబింబాలుగా భావించాల్సి ఉంటుంది. ప్రాచీన కాలంలో వ్యక్తి తనను తాను కుటుంబం ద్వారా నిర్వచించుకున్నాడు. కుటుంబ గౌరవం వ్యక్తిగత గౌరవంగా పరిగణించబడింది. నేటి పరిస్థితిలో వ్యక్తి తన అవసరాలను కుటుంబానికి మించిన స్థాయిలో ఉంచుతున్నాడు. ఈ మార్పు సహజ పరిణామం అయినప్పటికీ నియంత్రణ కోల్పోయినప్పుడు అది విధ్వంసకరంగా మారుతున్నది.

2026 నాటికి భారతీయ సమాజం ఒక సున్నితమైన మలుపు వద్ద నిలబడి ఉంది. కుటుంబం భద్రతా కవచంగా ఉండాల్సిన స్థితి బలహీనమవుతోంది. ఆస్తి వివాదాలు రక్త సంబంధాలను కూడా ఛేదిస్తున్నాయి. దాంపత్య సంబంధాలు నమ్మకానికి బదులుగా అనుమానాలపై ఆధారపడుతున్నాయి. ఈ పరిస్థితి వ్యక్తిని ఒంటరిగా మార్చుతోంది. ఒంటరితనం నుంచి అసహనం పుడుతోంది. అసహనం నుంచి హింస పుడుతోంది. ఈ శ్రేణి కొనసాగితే కుటుంబ వ్యవస్థ సామాజిక స్థిరత్వాన్ని అందించే శక్తిని పూర్తిగా కోల్పోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ సంక్షోభాన్ని అర్థం చేసుకోవడంలో ఒక ముఖ్యమైన అంశం గుర్తించాలి. భారతీయ సమాజంలో మార్పు ఎప్పుడూ జరిగింది. కానీ గత మార్పులు విలువలతో కూడిన పరిణామాలుగా సాగాయి. ప్రస్తుతం జరుగుతున్న మార్పులు విలువల ఖాళీతో కూడిన పరిణామాలుగా మారుతున్నాయి. ఆర్థిక అభివృద్ధి వేగం మానవ సంబంధాల పరిపక్వతను మించిపోయింది. సాంకేతిక పురోగతి భావోద్వేగ పరిపక్వతను దాటిపోయింది.

పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

● **వనపర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే**

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు సందర్భంగా ఆయన సోమవారం వనపర్తి పట్టణంలోని 10,11,28,29,30,31 వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యేకి కౌన్సిలర్‌గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి, నేనున్నానని,రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నారని, మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని, కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని,ఇతర పార్టీల



అభ్యర్థులకు ఓటేసిన ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు దీనిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పది సంవత్సరాల బిఆరెస్ పాలనలో వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం కమిషన్ను దండుకోవడం కోసం చెరువు కట్టల మరమ్మత్తు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు.33 వార్డులల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం దాదాపు 100 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కాలనీలలో విద్యుద్దీకరణ, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకు సహకరించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పార్టీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధికార పార్టీకి ఓటేసి వనపర్తిని అభివృద్ధి పరుచుకుందాం

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి తూడి శారదామేఘారెడ్డి, వనపర్తి పట్టణంలోని 33 వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. 33 వ వార్డు అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవిరమేష్ ని గెలిపించాలని కోరుతూ తూడి శారద మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి తూడి శారదామేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో వనపర్తి పట్టణంలోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, మహిళలను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు తోడుగా కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,ఎల్లవేళలా తోడు ఉంటారు.33 వార్డులో నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ద్వారా పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఈవలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ మాధవిరమేష్, ప్రజా వైద్యులు పగిడాల శ్రీనివాసులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యం

హయత్ నగర్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మీధాని కాలనీలో సుమారు రూ.1 కోటి 36 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్లు, పార్క్ అభివృద్ధి పనుల ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీధాని కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్, రోడ్లు, పార్క్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను ప్రత్యేకంగా మంజూరు చేయించడం జరిగిందని వారు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం, కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని వారు చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్‌లో ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, వరద నీటి కాలువలు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపడుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటామాని, భవిష్యత్తులో డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ, ముస్తఫా, రమేష్ రెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జె. అంజయ్య గౌడ్, గోపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, జంగారెడ్డి, జగన్నాథ్, నలేష్, వెంకట్ రెడ్డి, ఎం. మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, సరిత, శోభ, సంధ్య, చంద్ర, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : మెదక్ మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. ఎన్నికల

ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణంలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, బ్యారికేడింగ్ విధానం వంటి అంశాలను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి రవాణా సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాడల్ డే కేర్ సెంటర్ పోలింగ్ కేంద్రాన్ని, అలాగే దయరా, నవాబ్‌పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే విజయవంతంగా నిర్వహించగలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడి తప్పింది

● **విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

పెబ్బేరు, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాడి తప్పిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. సోమవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో మాజీ సర్పంచ్ గోపాల్ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు అమలు చేయకపోవడంతో పాలన గాడి తప్పిందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలన ప్రణాళిక బద్ధంగా పని చేసిందని, పట్టణాలు గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పరిశుభ్రత కోసం పంచాయతీలో ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం వాటికి డిజిల్ పోసే పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటేనే అర్థం చేసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం దూరదృష్టితో పెబ్బేరు అభివృద్ధి చెందాలని పురపాలక కేంద్రంగా ఏర్పాటు చేసిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ళ ముందే ఉన్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రధాన పథకాలు అమలు చేయడం లేదన్నారు. కొత్త పింఛన్లు ఒకటి మంజూరు చేయకపోగా కొనసాగుతున్న పింఛన్లు సైతం అర్హులకు అందించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక పోరులో బిజెపికి ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కేవలం కేంద్ర ఎన్నికలకు మాత్రమే బిజెపి పరిమితం కావాలని స్థానికంలో బిజెపికి వేస్తే అధికార పార్టీకే ప్రయోజనం ఉంటుందన్నారు. పాలన సక్రమంగా చేయని ప్రభుత్వం అధికారంలో ఉండి ఏం ప్రయోజనం అని నిరంజన్ రెడ్డి విమర్శించారు. నోటిఫికేషన్ల పరంగా ఉద్యోగాలు ఎన్నికలుపించారో చెప్పకుండా 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని పాలకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా వాటిని పూర్తి చేయడంలో ప్రభుత్వం

నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మహిళలకు పింఛన్ల పెంపు, నెలకు 2500 ఇస్తామని మోసం చేసిందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో రెండోసారి గులాబీ జెండా ఎగరవేయాలని అందుకు ప్రజలు సహకరించాలి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఇన్చార్జిలు లక్ష్మారెడ్డి, సమన్వయకర్త కర్రె స్వామి, తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

● **ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

శామీర్‌పేట, జనవరి 9 (జనం సాక్షి) : మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు హస్తగతమే అని ధీమా వ్యక్తం చేశారు. ధన రాజకీయాలు చేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి చూస్తుండని విమర్శించారు. రాజకీయాలను వ్యాపారాలు చేసిన ఘనుడు మల్లారెడ్డి అని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించి మున్సిపాలిటీల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. మల్లారెడ్డి మాయల మరాఠీ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలు వస్తే చాలు గుళ్ళు గుళ్ళు గుళ్ళు అని తిరుగుతుంటాడని, ఆయన గుళ్లకు ఇచ్చే లక్ష, రెండు లక్షలు ఎవరికి కావాలని ఎద్దేవా చేశారు. మూడు మున్సిపాలిటీలలో 68 మంది కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, ఆర్టిఏ నెంబర్ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి కంటం శిరీష కృష్ణారెడ్డి, నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మున్నూరు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ప్రారంభం

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : సీఎం కప్-2025 జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడలు, సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుంచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి, మండలస్థాయి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ జిల్లాస్థాయి పోటీలు నేడు, రేపు మొత్తం రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిలలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు అఖిలేష్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను చాటి సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో నిలిపి సంగారెడ్డి జెండా ఎగురవేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, కరాటే, పుషు కిక్ బాక్సింగ్, ఫుట్‌బాల్,

ప్రేస్లింగ్, జూడో, బాక్సింగ్ నందు క్రీడాకారులకు క్రీడలు నిర్వహించడం జరిగిందనీ, ఈ క్రీడలలో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో మొదటి, రెండవ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.జి.యఫ్. సెక్రెటరి శ్రీనివాస్ , టి.ఎన్.జి.ఓ మరియు అథ్లెటిక్ సెక్రెటరీ జావిద్ అలీ , హ్యాండ్బాల్ సెక్రెటరి విజయ్ , స్విమ్మింగ్ సెక్రెటరి శశ్వంత్, బాల్ బ్యాడ్మింటన్ విజయ్ బాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హయత్‌నగర్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ సమితీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె గోడ పత్రికను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని వారు విమర్శించారు. దేశ రక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు, ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్రానికి గట్టి హెచ్చరిక పంపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయపల్లి రాములు గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, మున్సిపల్ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి మద్దిలేటి, వృత్తిదారుల సంఘం నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి మర్రి శోభన్, బీఓసీ నాయకులు శీను, పెరుమాళ్ళ సామెల్, వీరస్వామి, మండల కార్యదర్శి బాలరాజు, వెంకట్, చంటి, రమేష్, బొడ్డుపల్లి అశోక్, గూని శోభ, చాందిని, కె. శీను, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకే ప్రజాదరణ

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : రాష్ట్రవ్యాప్తంగా దినం దినం కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజాదరణ లభిస్తుందని కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని వారి పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార ఘట్టం ముగుస్తున్న సందర్భంగా సోమవారం రోజున వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 33 వార్డుల నుంచి భారీ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి ర్యాలీలో వేల సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. 5 లక్షల రూపాయల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరి,ఉచిత కరెంటు,మహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం,మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళా సంఘాల, భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు, మహిళలకు డీజిల్ బంకులు ఏర్పాటులు,మహిళలకు క్యాంటీన్ లో ఏర్పాటు, పాఠశాల విద్యార్థులకు మహిళా సంఘాలతోనే ఏకరూప దుస్తుల తయారీ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తుందని అన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సబ్సిడీపై రైతులకు స్పింకలర్లు,డ్రిప్పు పైపులు, కల్టివేటర్లు, రోటవేటర్లు, ట్రాక్టర్లు,లాంటి అనేక పనిముట్లను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రాయితీపై అందిస్తుందని వారు చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు ఒక్కో రైతుకు లక్ష రూపాయల విలువ గల రాయితీలను ఎత్తేసి కేవలం రైతుబంధు మాత్రమే ఇచ్చారని వారూ విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన,నూతన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు,వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మిస్చార్జులు కాస్మెటిక్ చార్జీల పెంపు లాంటి వాటిని చేపట్టి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు.నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల పండుగ నడుస్తుందని గత పదేళ్ల కాలంలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపనా పోలేదని వారన్నారు.ప్రతి వ్యక్తి చిరునామాకు అవసరమయ్యే రేషన్ కార్డులను సైతం ఏ ఒక్కరికి ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క వ్యక్తికి రేషన్ కార్డు మంజూరు చేసిందని తెలిపారు.అంతేకాకుండా దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ చేపట్టి మూడు పూటలా కడుపునిండా అన్నం పెడుతున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీని అని పేర్కొన్నారు.మరో మూడు సంవత్సరాలు అధికారంలో అటుపై మరో ఐదేళ్లు మొత్తం ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని మోషపూరిత మాటలు నమ్మి ఎవరు కూడా ఇతర పార్టీలకు తమ అమూల్యమైన ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున

బలపరిచిన ప్రతి ఒక్క కౌన్సిలర్ అభ్యర్థిని మీరు అఖండ మెజారిటీతో గెలిపిస్తే పెబ్బేరు పట్టణ అభివృద్ధికి 24 కోట్ల రూపాయలను తీసుకువచ్చి ప్రతి గల్లీ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ గా మారుస్తామని అదేవిధంగా ఆసియా ఖండంలోనే పేరుగాంచిన పెబ్బేరు సంతను తిరిగి పొందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు అష్టం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు.కార్యక్రమంలో 33 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు పెద్దలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 ఫిబ్రవరి 2026

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- చంద్రబాబు రేవంత్ రెడ్డి బడే భాయ్..చోటే భాయ్
- నర్సాపూర్ రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్ రావు

నర్సాపూర్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : బిజెపికి ఓటు వేస్తే మోరిలో వేసినట్లేనని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు సోమవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు అనంతరం బస్టాండు ఎదుట కార్నర్ మీటింగ్ లో పాల్గొని హరీష్ రావు మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు. ఇద్దరూ బడే బాయ్, చోటే బాయ్ అన్నారు. అనుబంధం ఉందన్నారు దీంతో కేంద్ర బ డ్జెంట్ ఆంధ్రకు నిధులు కేటాయించగా తెలంగాణకు గుండు సున్న ఇచ్చిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైదన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలతో విదేశాలలో ఉన్న భారతీయులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నర్సాపూర్ అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ప్రాంతంలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భూముల ధరలు పడిపోయాయి అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలించే సత్తా లేదు కానీ బూతు పురాణంలు మాట్లాడుతారన్నారు జిల్లాలో బిజెపికి ఒక్క చైర్మన్ పదవి కూడా దక్కదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల వల్ల ఒరిగిందేమీ లేదు అని ఆయన అన్నారు ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేసి మున్సిపల్ కౌన్సిలర్లు అందరినీ గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి నర్సాపూర్. మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయాలి అన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు టిఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని ఒక్కొక్కరిని పిలిచి ప్రజలకు పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మండల అధ్యక్షులు భోగ శేఖర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ కౌన్సిలర్ అభ్యర్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులా అండదండలతో 500 కోట్ల ప్రభుత్వ భూమి హాంఫట్



సంగారెడ్డి టౌన్, జనవరి 9 (జనం సాక్షి) : రాజకీయ అండదండలతో సుమారు రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు దుర్వినియోగం అయ్యాయని పొన్నం శంకర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం సంగారెడ్డిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 1990లో రైతులకు ఇచ్చిన ప్రభుత్వ భూమి పట్టాలకు సంబంధించి ఎంఓసీలు (మినిస్ట్రీ ఆఫ్ క్లియరెన్సులు) ఎలా జారీ చేశారనే విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరినప్పటికీ అధికారులు సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. 1990లో 40 మంది రైతులకు ప్రభుత్వం భూమి పట్టాలు జారీ చేసిందని, అయితే అందులో 37 మంది రైతులను ప్రలోభాలకు గురి చేసి రాజకీయ నాయకులు వారి నుంచి ఎన్ఓసీలు తీసుకున్నారని ఆరోపించారు. సామాన్య రైతులు ఎన్ఓసీల కోసం దరఖాస్తు చేసుకుంటే మాత్రం అధికారులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. హెచ్ఎండిఏ పరిధిలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే 600 గజాల స్థలాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై హైడ్రా పర్యవేక్షణ సంగారెడ్డిలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. భూ బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు తాము రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

జడ్చర్ల, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదామని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమ్మె బుక్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం శ్రమ దోపిడీయేనని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భాగీ కృష్ణ మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో అందరూ పాల్గొని కేంద్రానికి గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, కృష్ణ, విద్యాసాగర్, శివలీల, మహేష్ తదితరులు మాట్లాడుతూ ఇప్పటికే 8 గంటల పనికే సరైన న్యాయం జరగడం లేదని, 12 గంటల పని అమలైతే కార్మికుల పరిస్థితి నరక ప్రాయమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రమేష్, పాండు, చంద్రమౌళి, వెంకటయ్య, నాగమ్మ, లక్ష్మమ్మ, కలమ్మ, ఆంజనేయులు, రాజు, గణేష్, 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..

నారాయణాఖేడ్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తీవ్రంగా ఆరోపించారు. సోమవారం నారాయణాఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార భాగంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జి గజేల కాంతం, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, శంకరాయ్యస్వామి మంత్రి అజరుద్దీన్ కు ఘన స్వాగతం పలికారు. మంగళపేట్ భవాని మత మందిరం నుంచి శివాజీ చౌక్ వరకు జాతీయ రహదారిపై భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు చేయి ఊపుతూ అభివాదం చేశారు. వార్డు సభ్యులతో స్థానికులతో ప్రత్యక్షంగా మాట్లాడిన మంత్రి, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రజలను తప్పుదోవ పట్టించే బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని 15 వార్డుల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఉరుకొండ కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

ఊర్కొండ, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంచుతాయని జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలియజేశారు. ఫిబ్రవరి 8వ తేదిన ఉమ్మడి మహాబూబ్ నగర్ మక్తల్ లో జరిగినటువంటి ఓపెన్ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఊర్కొండ మండలానికి సంబందించిన కేజీబీవీ విద్యార్థినిలు కటాస్ విభాగాల్లో పాల్గొని పతాకాలు సాధించడం జరిగింది. కటాస్ విభాగం లో శ్రీలేఖ,మమత, శ్రీజ బంగారు పథకాలు చందన, శ్రుతి,శ్రీవాణి వెండి పథకాలు,వైశానవి, చందన, భార్గవి రజత పాతాలు సాధించడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినులకు నాగర్ కర్నూల్ జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి , ఊర్కొండ సర్పంచ్ మంజుల శ్రీనివాస్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శైలేజా , వ్యయమ ఉపాధ్యయురాలు రాధిక, కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ అభినందించడం జరిగింది.

కార్మిక చట్టాలను యధా విధంగా అమలు చేయాలి

- సిఐటియ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : కార్మిక వర్గ హక్కులకు రక్షణ ఉండాలంటే కార్మిక చట్టాలను యధాతథంగా అమలు చేయాలని సిఐటీయూ జిల్లా జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సోమవారం చిన్న శంకరంపేట మండలం లో వివిధ క్లస్టర్లో సమ్మె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కేంద్రం రద్దుచేసి వాటి స్థానంలో కార్మిక హక్కులు సాధించే పాదసామిక సంబంధాల కోడు తెచ్చాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్ లు అమలు లోకి వస్తే కార్మికులకు పనికి హామీ, భద్రత,కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనం,పని ప్రదేశాలలో కనీససౌకర్యాలు ,వంటివి అమలు కావని అన్నారు. ఉత్పత్తికి మూలమైన కార్మిక వర్గ హక్కులు ఉండాలంటే పాత చట్టాలనే కొనసాగించాలన్నారు. కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ, అజయ్, దుర్గా, శౌకత్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతర పోరాటం

- పదవి విరమణ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేత
- ఘనంగా పిఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం
- పిఆర్‌టియు మండల అధ్యక్షులు చంద్రమౌళి

మునిపల్లి, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం పిఆర్టియు సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని మునిపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు చంద్రమౌళి పేర్కొన్నారు. పి.ఆర్.టి.యు మునిపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవార మండల వనరుల కేంద్రం వద్ద పిఆర్ టియు టీఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి మండల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మునిపల్లి మండల అధ్యక్షులు చంద్రమౌళి పీఆర్‌టీయూ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ ఉన్నతికి విశేషంగా కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రయ్య, సంగమేశ్వర్ లకు, అలాగే మండలంలో ఈ సంవత్సరం పదవీ విరమణ పొందుతున్న మునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశోక్ కుమార్, ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, బోడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం లకు ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి భీమ్ సింగ్, మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లను పి ఆర్ టి యు మునిపల్లి మండలశాఖ పక్షాన ఘనంగా సత్కరించారు. పతాకావిష్కరణ అనంతరం మునిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ పీఆర్‌టీయూ సంఘం పక్షాన పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిపల్లి మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ... పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఈ రోజు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా జీతభత్యాలు, సౌకర్యాలు అనుభవిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం పీఆర్ టీయూ 55 సంవత్సరాలుగా సాగించిన నిరంతర, అవిశ్రాంత పోరాటాల ఫలితమే అని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ, తాను పంచాయతీరాజ్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా మరియు మండల విద్యాధికారిగా పదోన్నతులు పొందడంలో ూఖ సంఘం కీలక భూమిక పోషించిందని తెలిపారు. ప్రస్తుతం అనేక ఉపాధ్యాయ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా ఇతర సంఘాలను కలుపుకుని పోరాటాలు నిర్వహించి అపరిష్కృత సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల విద్యాధికారి భీమ్ సింగ్, మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉమేష్, జిల్లా నాయకులు రమణ, వీరయ్య, వెంకటేశం, రాములు, సోమలింగం, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, సిద్దేశ్వర్, కిష్టయ్య, చంద్రశేఖర్, సూర్యనారాయణ, అశోక్ కుమార్, రాజు,గోపాల్, మనోహర్ రెడ్డి, అజారుద్దీన్, నజీర్ అలీ, మహిళా నాయకులు సంతోషి కుమారి, కల్పన, మధురిమ, అరుణ కుమారి, ఇతర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్వేయంగా పనిచేస్తా...

సదాశివపేట, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : వార్డు అభివృద్ధి ధ్వేయంగా పనిచేస్తానని 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారం పేర్కొన్నారు. పట్టణంలోని 22వ వార్డులో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆధారనే తనను విజయం వైపు నడిపిస్తుందన్నారు. తన భర్త తుల్జారాం, కుటుంబ సభ్యులతో వార్డు ప్రజలతో కలిసి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం అందరిని ఆకట్టుకుందన్నారు. తనను గెలిపించి కౌన్సిల్ కు పంపితే అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు. తమ కుటుంబం రాజకీయాల్లో లేకున్నా ప్రజాసేవలో ఉందని, ఒక్కసారి అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల వృత్తి భద్రతకు అండగా నిలవాలి

- మీడియా అకాడమీ చైర్మన్‌కు జడ్చర్ల జర్నలిస్టుల విజ్ఞప్తి

జడ్చర్ల, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : సమాజంలోని సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తి భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం నాయకులు ఉద్ఘాటించారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా సమాచార సేకరణలో కీలకమైన ల్యాప్‌టాప్‌లు, కెమెరాల వంటి ఆధునిక పరికరాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వంద శాతం సబ్సిడీతో అందించాలని వారు కోరారు. ఆర్థిక భారంతో సతమతమవుతున్న పాత్రికేయులకు ఈ పరికరాల పంపిణీ ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. రవాణా పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి ఆంక్షలు లేని బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డు ద్వారా టోల్ ప్లాజాల వద్ద ఉచిత ప్రయాణాన్ని అనుమతించాలని విన్నవించారు. అలాగే, ఆపద కాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు భరోసానిచ్చేలా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ జర్నలిజంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాభివృద్ధి అవసరమని గుర్తిస్తూ జడ్చర్ల జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా 2 రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి మీడియా అకాడమీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.డి. సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, ఈసీ మెంబర్ తాంబూలం శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

సదాశివపేట, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సదాశివపేట పట్టణంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని 23వ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ అన్నారు.సోమవారం 23వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి,స్థానిక నాయకులతో కలిసి వార్డులో భారీ ర్యాలీ నిర్వహిస్తూ గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఇంద్ర మోహన్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరిగిందని, వార్డులు మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థికి స్వచ్ఛందంగా బ్రహ్మ రాథం పడుతున్నారని తెలిపారు. అనంతరం అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి మాట్లాడుతూ వార్డు ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే 5 సంవత్సరాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి, మాలపాడు సర్పంచ్ సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిక్కుల మల్లేశం, అర్జున్ గౌడ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కొత్తపేటలో దొంగల హల్‌చల్

- మిరప చేనులోనే 10 పండు మిర్చి బస్తాలు మాయం

మంగపేట, ఫిబ్రవరి 10(జనంసాక్షి) : ప్రస్తుత సమాజంలో దొంగలు రోజురోజుకు విన్నూత్న రీతిలో ఈజీ మనీకి అలవాటు పడుతూ వాటి ద్వారా వచ్చే డబ్బులతో జల్సాలు చేస్తూ తమదైన శైలిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అలాంటి ఉదాంతానికే కిందికే వచ్చే దొంగతనమే కొత్తపేట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అచ్చ ముకుందం అనే రైతు తన 4 ఎకరాల వ్యవసాయ భూమిలో మిరప పంటను సాగు చేస్తున్నాడు. ఐతే గత 2రోజులుగా మిరప చేనులో పండుమిర్చి సుమారు 50 మంది కూలీలను పెట్టీ మిరప చేనులో పండు మిర్చి కోత కోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం వరకు కూలీలు 52 బస్తాలు కోసి వెళ్ళిపోగా అదే సాయంత్రం సమయంలో కూలీలు కోసిన 52 పండు మిర్చి బస్తాలను చేనులోనే భద్రపరచి ఇంటికి వచ్చారు. మరొకటి రోజైనా సోమవారం పొద్దున వెళ్లి చూడగా కేవలం 42 పండు మిర్చి బస్తాలు ఉండటాన్ని చూసి ఒకసారిగా కంగుతున్నారు. ఏంటి అని మిగతా 10 పండు మిర్చి బస్తాలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల గల రైతులను అడగగా ఎవరు తమకు తెలియదని సమాధానం చెప్పడంతో ఇది దొంగల పనేనని గ్రహించి గ్రామంలో ఆరా తీయగా ఎటువంటి జాడ తిట్టలేకపోవడంతో ముకుందం కన్నీరు మునిరయ్యారు. మిరప సాగుకు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందని పది బస్తాలు పండుమిర్చి అంటే సుమారు 1 క్వింటా 50 కేజీ ల వరకు ఉంటాయని వారి ధర సుమారు 30 వేలు ఉంటుందని ముకుందం తెలిపారు. ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పోలీసులు గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలి అని ముకుందం కోరారు.

ఓటర్లను బతిలాడొద్దు, కాల్మొక్కద్దు..

- కేటీఆర్ సాక్షిగా మాజీ ఎమ్మెల్యే గంద్ర సంచలన వ్యాఖ్యలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఓటర్లను బతిలాడొద్దు, కాల్మొక్కద్దని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి కేటీఆర్ సాక్షిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతున్న క్రమంలో ఎన్నికలు వచ్చాయంటే, కాంగ్రెస్ వాళ్లు బ్రతిమిలాడుతారు, కాళ్లు మొక్కుతారు అంటూ విమర్శిస్తూనే మన(బీఆర్ఎస్) వాళ్లు ఎవరు ఓటు వేయాలని ఎవరినీ బతిమిలాడొద్దని, కాళ్లు మొక్కొద్దని గాంభీర్యంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు విన్న ఓటర్లు ఖంగుతిన్నారు. అసలే ఎన్నికల పోలింగ్ టైం దగ్గర పడుతున్న సమయంలో ఓటర్లను ఖాతరు చేయొద్దనే సంకేతాలు వచ్చేలా మాట్లాడడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఓటర్లను తక్కువ చేసి మాట్లాడినట్లుగా ఉన్న ఈ వ్యాఖ్యలు భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావితం చూపి, పార్టీ పరంగా నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోని, జిల్లాలో వంద పోలింగ్ శాతం నమోదుకు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో నిర్వహించిన (ఎఎజుజ్రూ)ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, సమాజంలోని అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా ఓటు వేసేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహనపై తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం ప్రదర్శించిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరితో ఓటు హక్కు వినియోగిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ ప్రవంతి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, వయోవృద్ధులు, దివ్యాంగులు, మాజీ సైనికులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో కేటీఆర్ సందడి

- భారీ ఎత్తున స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బయలుదేరిన మాజీ మంత్రి కేటీఆర్‌కు గూడూరు మండల కేంద్రంలో కార్యకర్తలు భారీ ఎత్తున ఘనస్వాగతం పలికారు.ఈ క్రమంలో గూడూరులోని "టిల్లు టీ హోటల్" వద్ద కేటీఆర్ తన వాహనాన్ని ఆపారు.? సామాన్యుడిలా హోటల్‌లోకి వెళ్లిన ఆయన, అక్కడ వేడి వేడి చాయ్ తాగుతూ కాసేపు సేదదీరారు. హోటల్ యజమానిని, అక్కడ ఉన్న స్థానికులను పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌ను అంత దగ్గరగా చూసిన స్థానికులు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఎంతో ఉత్సాహంగా వారందరితో ముచ్చటించిన కేటీఆర్,అనంతరం తన పర్యటనను మహబూబాబాద్ కు బయలుదేరారు. మరుగుజ్జు దారావత్ వినోద్ కు 2 లక్షల రూపాయలతో షాప్ పెట్టిస్తానని హామీ ఇచ్చారు.

పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 11వ తేది బుధవారం రోజున జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపటి అనగా 10 తారీఖు ఉదయం 6 గంటల నుండి 11 తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

బీఆర్ఎస్‌కు ఆదరణ కరువైంది

- జనంసాక్షి చెప్పిందే నిజమైంది..
- ఆ రెండు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వైపే ప్రజలు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి మున్సిపాలిటీలోని 10వ, 29వ వార్డుల్లో బీఆర్ఎస్ కు ఆదరణ కరువైంది.. కాంగ్రెస్ వైపు ప్రజలు నిలిచారు.. ఈ నెల 5న 'వార్డు మారింది.. ఆదరణ కరువైంది' అనే ప్రత్యేక కథనం 'జనంసాక్షి' మినీ లో ప్రచురితమైన విషయం తెలిసిందే.. కాగా 10వ, 29వ వార్డుల్లోని ప్రజలు స్థానికులకే అవకాశం ఇచ్చి పట్టం కట్టాలని, స్వచ్ఛందంగా బయటికి వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి మంజుల మాధవరావు, పుల్ల మహేష్ ల తరుపున ప్రచారం నిర్వహిస్తున్నారు.. ఇటీవలె 10వ వార్డు లోని పుల్లూరిరామయ్యపల్లిలో ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను స్థానిక ప్రజలు అడ్డుకునే ప్రయత్నం కూడా చేసినట్లు విశ్వాస నీయ వర్గాల ద్వారా తెలిసింది.

ప్రచారంలోనే పరిచయాలు..

కొత్త వార్డుల్లో గండర గండడుకు చుక్కెదురైంది. ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలను పరిచయం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ పరిచయం లేక ప్రజల సహకారం ఏ మాత్రం లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడి, ఇతర ప్రాంతాల నుండి తన స్నేహితులను, పార్టీ కార్యకర్తలను, కిరాయి మనుషులను వార్డుల్లో తిప్పుతున్నట్లు తెలిసింది.

27వ వార్డుకు చెందిన చోట గంద్ర దంపతులు తమ పలుకుబడిని ఉపయోగించి, వారికి సంబంధం లేని వార్డుల్లో పోటీ చేసేందుకు బీ ఫామ్ లు తెచ్చుకుని, 10వ వార్డులో తన సతీమణిని కౌన్సిలర్ బరిలో ఉంచి, 29వ వార్డులో తాను కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన విషయం విధితమే, కాని క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా మారాయి. పరిచయాలు లేని చోట రెండు వార్డుల్లో తామే గెలుస్తామనే గంపేడాశతో ఉన్న చోట గంద్రకు రెండు చోట్ల చుక్కెదురైంది. ప్రజల ఆదరణ కరువైంది. ఆయా వార్డుల్లో ఇద్దరు దంపతులకు పరిచయాలు లేకపోవడంతో దీర్ఘాలోచనలో పడిపోయారు.

కాంగ్రెస్ కు కలిసి రానున్న ఆ రెండువార్డులు..

చోట గంద్రను నమ్మి బడా గంద్ర రెండు బీఆర్ఎస్ బీ ఫామ్ లు ఒకే ఇంట్లోకి ఇవ్వడం బెడిసికొట్టింది. స్థానికేతరులు కావడంతో ఆయా వార్డుల్లోని ప్రజలు స్థానికులైన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల వైపు మొగ్గు చూపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున 10వ వార్డులో బరిలో ఉన్న పుల్లూరి మంజుల మాధవరావు దంపతులకు విశేష ఆదరణ లభిస్తోంది. ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా 29వ వార్డులోను అదే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న పుల్ల మహేష్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో ప్రస్తుతం ఈ రెండు వార్డులు క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ కు కలిసి వచ్చే అంశంగా స్థానికంగా చర్చ నడుస్తోంది.

అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మేరా యువ భారత్ – వరంగల్, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు హనుమకొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్‌లో విజయవంతంగా జరిగింది.సోమవారం నిర్వహించిన ముగింపు సమావేశానికి వరంగల్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అంతర్రాష్ట్ర సమ్మేళనంలో కేరళ రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీ-యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్పాయి మాట్లాడుతూ, వివిధ్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో యువత దేశభక్తి భావంతో జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. యువత నైతిక విలువలను నేర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సేవ రంగాలపై కూడా యువత దృష్టి సారించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో యువత మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, సాంఘిక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మొబైల్ అడిక్షన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ – వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపేల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి డా. తిరుపతి, మై భారత్ వాలంటీర్లు వెల్దండ సురేష్, నవీన్ యాదవ్, వస్థల్య, హర్షిని కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమాలు కఠినంగా అమలు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : జనగాం, ఘనపూర్ స్టేషన్ మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఉ జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.జనగాం, ఘనపూర్ స్టేషన్ మున్సిపాలిటీలకు ఈ నెల 11 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న పోలింగ్‌కి సంబందించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఈ నేపథ్యంలో 09.02.2026 సాయంత్రం 5.00 గంటల నుండి 11.02.2026 సాయంత్రం 5.00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమాలు-2019ను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిశ్శబ్ద కాలం నిబంధనలు. నిశ్శబ్ద కాలంలో బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహనాల ద్వారా ప్రచారం ఇంటింటి ప్రచారం బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ప్రదర్శించడం సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం ఓటర్లకు నగదు, మద్యం, బహుమతులు వంటి ప్రలోభాలు పూర్తిగా నిషేధం ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఆయుధాలు నిషేధమని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ రోజున ఎవరూ ఆయుధాలతో పోలింగ్ కేంద్రానికి లేదా దాని పరిసర ప్రాంతాలకు రావడానికి అనుమతి లేదని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను, కెసిఆర్‌ను ఏమైనా అంటే ఊరుకోం

- కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): బీఆర్ఎస్ కార్యకర్తలను, కెసిఆర్ ను ఏమైనా అంటే ఊరుకోం అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం జరిగిన కార్నర్ మీటింగ్ లో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు, తులం బంగారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 6గ్యారంటీలు అమలు చేస్తామని ఇప్పటివరకు చేయలేదని, సీఎం రేవంత్ రెడ్డి నల్ల బంగారాన్ని బామ్మర్దికి రాసిచ్చాడని తెలిపారు. నల్ల బంగారం కుంభకోణాన్ని బయటపెట్టగానే ఫోన్ టాపింగ్ అని భయభ్రాంతులను గురి చేస్తున్నారని చెప్పారు. మంచిగా ఉన్న సింగరేణి కార్మికులను ఆగం చేశాడన్నారు. తెలంగాణలో రైతులకు యూరియా దొరకడం లేదని, కర్రు కాల్చి వాత పెడితేనే సక్కగా అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి09(జనం సాక్షి) : ప్రజలంతా మున్సిపల్ ఎన్నికలలో స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం ఉదయం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి,ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ఓటరు అవగాహన పెంపొందించుటకు ర్యాలీ నిర్వహించారు.ఆర్డీవో కార్యాలయం వద్ద ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభించారు.ఓటు హక్కు ప్రాముఖ్యత తెలిపేలా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో పలు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ ముగిసిన అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని తెలిపారు. ఓటరుకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వివరించారు.ఏ ఎన్నికలు వచ్చిన సంబంధిత ఓటర్లు అందరూ ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని స్ఫూర్తిని చాటారని వివరించారు.ఇదే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని, పట్టణాలలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లందరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.జిల్లా ప్రజలందరూ బ్యాంకింగ్ కేవైసీని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఉండాలని తెలిపారు. కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉండగలుగుతామని పేర్కొన్నారు. బ్యాంకింగ్ అధికారులు పెద్ద ఎత్తున కేవైసీ ప్రక్రియ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాల ద్వారా వార్డుల వారీగా ఓటు హక్కు పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి,సిపిఓ జీవరత్నం,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,డీఈవో భోజన్న, ఎక్సైజ్ అధికారి ఎంఎ రజాక్,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్,గ్రామీణాభివృద్ధి శాఖ,బ్యాంకింగ్ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

పెద్దతూండ్ల పాఠశాలో దొంగతనం!

- సుమారు లక్ష 75 వేల విలువైన టివి అపహరణ

మల్హర్, ఫిబ్రవరి 09(జనం సాక్షి) : మండలంలోని పెద్దతూండ్ల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది.సండే హాలిడే కావడంతో గది తాళం పగలగొట్టి సుమారు 1.లక్ష 75 వేల విలువ గల ఏల్ఈడీ టీవీ ప్రొజెక్టర్ సహా మరికొన్ని వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం విద్యార్థులు, అటెండర్ గది వైపు వెళ్లగా తాళం పగల గొట్టి తలుపులు తెరిచి ఉండటాని గమనించి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో ప్రధానోపాధ్యాయులు బి. తిరుపతి కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొయ్యూరు ఎస్ ఐ 2 రాజన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ తోనే మున్సిపాలిటీలో అభివృద్ధి సాధ్యం

- మంత్రి వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 09 (జనంసాక్షి): కాంగ్రెస్ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం ముగియడంతో మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్, సిపిఐ పొత్తులతో ఆ పార్టీల అభ్యర్థుల గెలుపు కలగానే మిగులుతుందని హేళన చేశారు. రాష్ట్రం, నియోజకవర్గంలోనూ అధికారంలో కాంగ్రెస్ ఉందని మున్సిపాలిటీకి కోట్ల రూపాయలు నిధులతో పనులు జరగాలంటే 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 ఫిబ్రవరి 2026

సారపాక వాసులకు రవీంద్ర భారతిలో అవార్డుల ప్రదానం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతి లో 2026 కు గాను రాష్ట్రం మొత్తం లో 20 మందిని ఎంపిక చేసి అవార్డుల ప్రధానం చేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన పరశు రాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ కు సేవా రత్న అవార్డు, దేవులపల్లి సాయి కిరణ్ శర్మ కు జ్యోతిష రత్న అవార్డు, భద్రాచలం కు చెందిన కరకు ప్రసాద్ లకు సాహస రత్న అవార్డులను ప్రకటించి, హైదరాబాద్ రవీంద్ర భారతి లో అందజేశారు. వారు మాట్లాడుతూ 7 సంవత్సరాల నుండి మేము కార్యక్రమాలను చేస్తున్నామని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చెయ్యడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, మేము చేసే సేవలో నిజాయితీ ఉంది కాబట్టే మాకు ఈ గౌరవం దక్కిందని, ఇప్పటి వరకు మమ్మల్ని ఎవరు గుర్తించలేదని, మేము చేసిన సేవలను గుర్తించి మాకు ఈ అవార్డు లను ఇచ్చిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారికి, కొంపల్లి సత్యనారాయణ కి ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా కల్లూరు మున్సిపాలిటీని తీర్చిదిద్దుతా..

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం

కల్లూరు, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : ప్రజల అభీష్టం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన కల్లూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలోకల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కృష్ణ మ్యాంగో మార్కెట్ వద్ద నుండి డీఎన్వీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్ షో బైక్ ర్యాలీ నిర్వహించారు. అశేషంగా తరలివచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల కేరింతల నడుమ అట్టహాసంగా చేపట్టినబైక్ ర్యాలీ, రోడ్ షో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, 20 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో,స్థానిక నాయకులతో పాటు టిడిపి శ్రేణులతో కలసి పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం డిఎన్వి ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

రాగమయి, రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 20 మంది గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్క కౌన్సిలర్ కీ వార్డ్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అభివృద్ధి సంక్షేమంతో పాటు, రాజకీయాల్లో కూడా పెద్ద పేట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. రెవిన్యూ డివిజన్ కేంద్రం కల్లూరులో ఎన్ఎస్పి క్యాంపస్ ఆవరణలో అన్ని శాఖల సమీకృత కార్యాలయాలను ఆధునిక హంగులతో నిర్మిస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నదని ఈ ప్రాంతం నుంచే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు సేవలందించారన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే అంటే రెండు రాష్ట్రాల్లో గౌరవం ఉందన్నారు. కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి , సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుమర్తి చందర్రావు, పొట్రూ అర్జున్ రావు , లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్ , బొల్లం రామారావు, కీసర మోహన్ రెడ్డి,ఆళ్ల కుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొల్లం శంకర్ గౌడ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్, కుసునూరు బాల నాగేశ్వరరావు,టిడిపి నాయకులు కాకర్ల రంగారావు జాస్తి శ్రీనివాసరావు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపాలిటీలో ఎగిరేది కాంగ్రెస్ జెండనే..

జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



చేర్యాల, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : చేర్యాల మున్సిపాలిటీలోని పలువార్డులలో ప్రచారంలో పాల్గొన్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొమ్మూరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిప్రాయం మేరకు ముందుకు నడుస్తుంది, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూ మహిళాభివృద్ధే ధ్యేయంగా మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు కదులుతున్న ప్రజా ప్రభుత్వంలో చేర్యాల మున్సిపాలిటీలో 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి దిశగా సాగించేందుకు ముందుకు రావాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ కాలంలో చేర్యాల నాశనమయిందని, గత బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ దొరికిన కాడికి దోచుకుని ఓటమి భయంతో నియోజకవర్గం నుండి దూరమైతే, డబ్బు బ్యాగులతో మరో వ్యక్తి వచ్చి ఇక్కడ దొంగ ఓట్లను నమోదు చేసుకొని దొడ్డిదారిన గెలిచిన ఎమ్మెల్యే పాలనలో చేర్యాల ప్రాంతం అభివృద్ధికి మరింత దూరమైందని విమర్శించారు. పదవి లేకున్నా ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులను తీసుకువచ్చానని, చేర్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రితో, మంత్రులతో,పార్టీ పెద్దలతో మాట్లాడి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

డీఆర్‌సీ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- సిబ్బందికి మౌలిక వసతులు, భద్రతపై అధికారులకు కీలక ఆదేశాలు

చండూరు, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు.చంద్ర శేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 'మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్' ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు, చెక్‌లిస్ట్‌లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్‌ను స్పష్టంగా విభజించి, లేబులింగ్ చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బంది రాగానే హాజరు తీసుకుని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి వస్తువు వారికి అందేలా చూడాలని సూచించారు. మెటీరియల్ రిసీవింగ్ మరియు ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా నిబంధనల ప్రకారం జరగాలన్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానికి భోజనం, తాగునీరు అందించాలన్నారు. విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, లైటింగ్ వంటి

సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.కేంద్రం వద్ద సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మెటీరియల్ భద్రతలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రత పథకాలు సద్వినియోపరుచుకోవాలి

రాయికోడు, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : ఖాతాదారులందరూ సామాజిక భద్రత పథకాలు అన్నిటిని సద్వినియోగ పరచుకోవాలని నాబార్డ్ డీడీఎం కృష్ణ తేజ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాయికోడు బ్రాంచ్ మేనేజర్ నరేష్ రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని కుసునూరు, జంబిగి, ఇటికేపల్లి, గ్రామాలలో సామాజిక భద్రత, బ్యాంకులో పొదుపు, ఆర్థిక అక్షరాస్యత పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన కింద సంవత్సరానికి 436,ప్రధాని సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి 20, అటల్ పెన్షన్ యోజన పథకం కింద డబ్బులు చెల్లించి ఖాతాదారులందరు లబ్ధి పొందాలని సూచించారు.డ్వాక్రా మహిళలందరూ పాత బకాయిలు చెల్లించి కొత్త రుణాలను పొందాలని సూచించారు.రైతులందరూ తమ తమ పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సకాలంలో రెన్యువల్ చేసుకోవడం ద్వారా రైతులకు తక్కువ వడ్డీ పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. అనంతరం కళాకారులచే

మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో ఆన్లైన్ మోసాలు, డిజిటల్ సేవల గురించి మెజీషియన్ ఎం తేజ కుమార్, దప్పు ప్లేయర్ ఎం వేణు, గ్రామస్తులకు,మహిళలకు,రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి రీజినల్ బ్యాంక్ అధికారులు సిద్ధార్థ, ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు చరణ్ కుమార్, చిన్నమ నాయుడు, ఐరిష్ అధికారి సంజీవరావు, ఆయా గ్రామాల సర్పంచులు రాజశేఖర్ గౌడ్, నవీన్, కుమార్, తమ్మలి రాజు, పలువురు ప్రజా ప్రతినిధులు, రైతులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ వారసుల బాధ్యత

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కె.నరసింహ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు భరోసా కల్పించాలని అన్నారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ వారసుల బాధ్యత అని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

కుందూరు జానా రెడ్డిని ఘనంగా ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

హాలియా, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ ఆర్య వైశ్య సంఘం నాయకులు కుందూరు జానారెడ్డిని కలిసి సన్మానించారు. జానారెడ్డి నాయకత్వంలో వ్యాపారులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో వ్యాపారాలు సాగిస్తున్నామని, సంఘం ఉమ్మడిగా ఉంటూ ఎదురయ్యే సమస్యలకు పెద్దలపై నమ్మకంతో ప్రశాంతంగా ఉన్నామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జానారెడ్డి గారికి శాలువా సమర్పించి సన్మానం చేశారు. పాల్గొన్నవారు : అనుముల మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వీరమల్లు కృష్ణయ్య, నల్గొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిదళ్ళ లింగయ్య, సాయిబాబా ఆలయం చైర్మన్ త్రేలపోలు శేఖర్, మాజీ హాలియా వార్డు మెంబర్లు వీరమల్లు కృష్ణయ్య, పాంపాటి శ్రీనివాస్, హాలియా మున్సిపాలిటీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, మండల ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు సతీష్ కుమార్, ది హాలియా కిరాణా అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొండూరు శోభన్ బాబు, జనరల్ సెక్రటరీ మంచుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనం సాక్షి) : పదో తరగతి లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం సమయం వృథా చేయకుండా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.ఈ రోజు నుంచి పరీక్షలు ముగిసే వరకు ఒక్కో నిముషం విద్యార్థులకు ఎంతో విలువైందని ఆమె తెలిపారు. జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ/జిల్లా వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని వసతి గృహాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రేరణ తరగతులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులు పరీక్షల గురించి ఒత్తిడికి గురైతే ఫలితాలపై ప్రభావం పడుతుందని, ఎలాంటి ట్రేస్ పెట్టుకోవద్దన్నారు. ఈ

ప్రేరణా తరగతులలో సబ్జెక్టుల వారిగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని, కార్యచరణ ప్రణాళిక ను రూపొందించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని ఆమె భరోసా ఇచ్చారు. గతేడాది కంటే పదిలో ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, అందుకోసం విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదివితే అనుకున్న ర్యాంకు వస్తుందన్నారు. పది లో మీరు మంచి ఫలితాలు సాధిస్తే.. తల్లిదండ్రులు, గురువులు, చదివిన పాఠశాల, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చిన వారు అవుతారని అన్నారు. ఫలితాల తర్వాత ర్యాంకు సాధించిన విద్యార్థులకు మళ్ళీ ఇక్కడే అభినందన సభ నిర్వహించుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లాలోని వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చే దాకా వృద్ధులకు నేనే పెన్షన్ ఇస్తా..

- 10 శాతం అభివృద్ధి..ఇంకా 90 శాతం జరగాల్సి ఉంది
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి

చండూరు, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మునుగోడు నియోజకవర్గంలో కేవలం 10 శాతం అభివృద్ధి మాత్రమే జరిగిందని, ఇంకా 90 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చండూరులో 'చండూరు సమర భేరి' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ.. ప్రభుత్వ పెన్షన్ మంజూరయ్యే వరకు అర్హులైన వృద్ధులకు తానే స్వయంగా పెన్షన్ అందిస్తానని రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి

కోసం ఎంతటి త్యాగానికైనా తాను సిద్ధమని ప్రకటించారు. మునుగోడు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.పట్టణ రూపురేఖలు మారాలన్నా, పెండింగ్‌లో ఉన్న 90 శాతం అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలన్నా చండూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలంతా ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను కచ్చితంగా విడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసం అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని, ప్రజలు తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్, బుషిపాక వాసు, దోటి సుజాత వెంకటేష్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కాట్రోత్ సుగుణ కళ్యాణ్ చక్రవర్తి, కోడి శ్రీనివాసులు, కోడి సుష్మ వెంకన్న, భూతరాజు దశరథ, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11న సెలవు

సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన నేడు, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 11న సూర్యాపేట మున్సిపాలిటీతో పాటు తిరుమలగిరి, కోదాడ హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు , పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఢిల్లీ హోటల్‌లో లగ్జరీ రూమ్ రూ.30 లక్షలు..!

ఏఐ సమ్మిట్ ఎఫెక్ట్..

న్యూఢిల్లీ:దిల్లీలో హోటల్ గదుల బుకింగ్స్ భారీగా పెరిగాయి. సూపర్ లగ్జరీ రూమ్‌ల ధరలకు రెక్కలొచ్చాయి. సాధారణ రోజుల్లో రూ.2లక్షలు ఉండే లగ్జరీ సూట్ ధర.. ఇప్పుడు రూ.32 లక్షల వరకు పెరగడం గమనార్హం. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు దేశ రాజధాని ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఫిబ్రవరి 19-20 తేదీల్లో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగనుంది. దీనికి టెక్ లీడర్లు సుందర్ పిచాయ్ (గూగుల్), శామ్ ఆల్ట్‌మన్ (ఓపెన్ ఏఐ) హాజరుకానుండటం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ సదస్సులో హాజరయ్యేందుకు దేశ విదేశాల ప్రతినిధులు ఆసక్తి చూపుతున్నారు. దాంతో దిల్లీ హోటల్ గదుల ధరలు అమాంతం పెరిగాయి. ఒక్క రోజుకు తాజ్ ప్యాలెస్‌లోని గార్డెన్ లగ్జరీ సూట్ ధర అన్ని ట్యాక్సులతో కలుపుకొని రూ.32 లక్షలకు చేరింది. సాధారణ రోజుల్లో అది రూ.2 లక్షలకే లభిస్తుంది.హయత్ యాజమాన్యంలోని అందాజ్ దిల్లీ హోటల్‌లోని సిగ్నేచర్ సూట్ ధర రూ.3.86 లక్షలుగా ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ హైప్రొఫైల్ ఈవెంట్ కారణంగా రూమ్‌ల ధరలు రెండు నుంచి మూడు రెట్లు అదనంగా ఉన్నాయని ఐబిస్‌డఐబిస్ ఇండియా కమర్షియల్ హెడ్ అనిమేశ్ కుమార్ వెల్లడించారు. ఆ తేదీల్లో తమ హోటల్‌లో అన్ని గదులు దాదాపు బుక్ అయ్యాయని లలిత్ సూరి హాస్పిటాలిటీ గ్రూప్ హోటల్ మేనేజర్ వినీత్ కపూర్ వెల్లడించారు. తాము ఏడుగురు అంతర్జాతీయ నాయకులు, ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తున్నామని చెప్పారు. తమ అతిథులకు తగ్గట్టుగా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, స్థానిక పర్యాటక ప్రదేశాలకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తున్నామని ఏరోస్ హోటల్ యాజమాన్యం పేర్కొంది. ఈ సమ్మిట్ కోసం సుమారు 100 దేశాల నుంచి 35వేల మంది ప్రతినిధులు రానున్నారు. ఇప్పటివరకు నాలుగుసార్లు పలు దేశాల్లో ఈ సదస్సు జరిగింది. వాటన్నింటికంటే భారత్‌లో జరిగే ఈవెంటే పెద్దదని తెలుస్తోంది. 15 నుంచి 20 మంది ప్రభుత్వాధినేతలు, పలు దేశాల మంత్రులు, ఏఐ సంస్థలకు చెందిన 500 మంది ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో సమ్మిట్ ఉంటుందని గతేడాది ప్రధాని మోదీ ప్రకటన చేశారు. గ్లోబల్ సౌత్ (వర్ధమాన దేశాలు) దేశాల్లో నిర్వహిస్తోన్న మొదటి ఏఐ సమ్మిట్ ఇది కావడం గమనార్హం. ఈ ఆతిథ్యంతో అంతర్జాతీయ స్థాయి టెక్ సదస్సుల నిర్వహణ కోసం దిల్లీ వైపు చూసే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పసిడి ధరలకు మళ్లీ రెక్కలు

వెండి కూడా అదే బాటలో...

న్యూఢిల్లీ:బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఇటీవల భారీగా పతనం అయిన ఈ రెండు లోహాల ధరలు మళ్లీ పైకెళుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి దాదాపు 5 శాతం మేర పెరిగింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో వెండి కిలో మార్చి నెల కాంట్రాక్ట్ 4.74 శాతం మేర పెరిగి రూ.2,61,745కి చేరింది. అంటే రూ.11 వేలు పెరిగింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఏప్రిల్ కాంట్రాక్ట్ 1.3 శాతం పెరిగి రూ.1,57,540కి చేరింది. అంటే దాదాపు రూ.2 వేలు పెరిగింది.అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ మళ్లీ 5 వేల డాలర్ల మార్కు దాటింది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఔన్సు పసిడి ధర 5004 పలుకుతుండగా.. వెండి ఔన్సు 81 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.1.60 లక్షలు పలుకుతుండగా.. వెండి ధర రూ.2.70 లక్షల పైనే కొనసాగుతోంది.బంగారం, వెండిలో ఇటీవల భారీ కరెక్షన్ కారణంగా ధరలు దిగొచ్చాయి. వెండి ఏకంగా సగం వరకు పతనం అయ్యింది. దీంతో కనిష్ఠాల వద్ద ట్రేడర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని అనలిస్టులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పతనం కావడమూ మరో కారణం. మరోవైపు చైనా సెంట్రల్ బ్యాంక్ వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో పసిడిని కొనుగోలు చేయడంతో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు ఫెడరల్ రిజర్వ్ పరపతి విధాన నిర్ణయాలు.. బంగారం, వెండి ధరలను ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు లోహాల్లో ఇటీవల భారీస్థాయిలో కుదుపు రావడానికి చైనా ట్రేడర్ల స్పెక్యులేటివ్ ట్రేడింగే కారణమని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

5 లక్షల టన్నుల డీడీజీఎస్‌లకే అనుమతి

దిల్లీ: భారత్-అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా 5 లక్షల టన్నుల డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్ (డీడీజీఎస్) దిగుమతులకు సుంకాల మినహాయింపు ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆక్వా, పౌల్ట్రీ, పశుదాణాకు ఉపయోగపడే అధిక ప్రోటీన్ కలిగినవే డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్ (డీడీజీఎస్). దేశీయంగా డీడీజీఎస్‌ల వినియోగం 500 లక్షల టన్నులుగా ఉండగా, అమెరికా దిగుమతుల వాటా 1 శాతమే అవుతుంది. దేశీయంగా నాణ్యమైన దాణా లభ్యతకు ఇవి ఉపయోగపడతాయని, పెరుగుతున్న గిరాకీని తీర్చడంలో దోహదపడతాయని ఒక అధికారి వెల్లడించారు. పశువుల ఆహారం కోసం ప్రత్యేకంగా జొన్న, సోయాబీన్ దిగుమతులు తగ్గుతాయని అంటున్నారు. సోయాబీన్ నూనె, పశుదాణా సుంకాలపై స్పష్టత కావాలి: భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని వంటనూనెలు, సోయాబీన్ ప్రాసెసింగ్ పరిశ్రమ స్వాగతించింది. అయితే టారిఫ్ కోతలు, కోటా విధానాలు, నాణ్యతా మార్గదర్శకాల వివరాల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం.. తమ దేశంలోకి దిగుమతి అయ్యే భారత వస్తువులపై సుంకాలను 50% నుంచి 18 శాతానికి అమెరికా తగ్గించింది. ఇదే క్రమంలో అమెరికా ఉత్పత్తులపై మనదేశం 0% సుంకాలు అమలు చేయనుంది. ఇందులో సోయాబీన్ నూనె కూడా ఉంది. సోయాబీన్ నూనె కోసం దిగుమతులపై మన దేశం అధికంగా ఆధారపడి ఉంది. ఈ నేపథ్యంలో వాణిజ్య ఒప్పందాన్ని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏ) స్వాగతించింది. ప్రస్తుతం అమెరికా నుంచి 1.5-2 లక్షల టన్నుల సోయాబీన్ నూనెను మన దేశం దిగుమతి చేసుకుంటోంది. వీటిపై 10% బేసిక్ కస్టమ్స్ సుంకం, 5% వ్యవసాయ సెస్, 1.6% విద్యా సెస్ కలిపి మొత్తం 16.5% పన్ను పడుతోంది. అమెరికా సోయాబీన్ నూనెపై రవాణా వ్యయాల కారణంగా, టన్నుకు 30-40 డాలర్ల భారం పడుతోందని, అందువల్ల సుంకాల తగ్గింపు ప్రభావం తక్కువేనని ఎస్ఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీవీ మెహతా తెలిపారు. అమెరికా సోయాబీన్ నూనె దిగుమతులను సున్నా కస్టమ్స్ సుంకంతో కోటా ప్రాతిపదికన అనుమతిస్తారా లేదా 6.5% వ్యవసాయ, విద్యా సెస్ కూడా మినహాయిస్తారా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. పశు దాణా దిగుమతులపై సుంకాలు ఎత్తివేయడం ద్వారా మన దేశంలోని పశు, పౌల్ట్రీ రంగాలకు అదనపు సరఫరా పెరుగుతుందని మెహతా వెల్లడించారు. ప్రస్తుతం 7.5-8 మిలియన్ టన్నుల డీడీజీఎస్‌ను మనదేశం దిగుమతి చేసుకుంటోంది. దేశీయ ఉత్పత్తి, ధరలపై అమెరికా ఉత్పత్తుల ప్రభావం పడుతుందని, దేశీయ ప్రాసెసింగ్ సంస్థలను దెబ్బతీయొచ్చని హెచ్చరించారు. జీఎం-డీడీజీఎస్‌ను మనదేశం అనుమతించలేదని సోయాబీన్ ప్రాసెసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీఎన్ పాఠక్ తెలిపారు.

లెదర్ ఫినిష్‌తో శాంసంగ్ నుంచి లేటెస్ట్ స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ:దక్షిణ కొరియాకు చెందిన శాంసంగ్ సంస్థ బడ్జెట్ సెగ్మెంట్‌లో ఓ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ఎఫ్70 సిరీస్‌లో గెలాక్సీ ఎఫ్70ఈ పేరిట కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. బిగ్ బ్యాటరీ, లెదర్ ఫినిష్ ప్యానెల్‌తో ఈ స్మార్ట్‌ఫోన్ శాంసంగ్ విడుదల చేసింది. ఫీచర్లు ఇవే.. శాంసంగ్ ఎఫ్70ఈ ఆండ్రాయిడ్ 16తో కూడిన వన్‌యూఐ 8పై పని చేస్తుంది. ఈ ఫోన్‌కు ఆరేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ పేర్కొంది. ఇందులో 6.7 అంగుళాల హెచ్‌డీ+ ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120 ఊళి రిఫ్రెష్ రేటుతో పనిచేస్తుంది. ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్‌సిటీ 6300 ప్రాసెసర్ ఇచ్చారు. అంటుటు బెంచ్‌మార్క్‌లో 6.23 లక్షల పాయింట్లు స్కోర్ చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఇందులో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 2 ఎంపీ డెప్త్ సెన్సర్, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ 199 గ్రాములు బరువు ఉంటుంది. ఇక ధర విషయానికొస్తే.. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ+ 128జీబీ వేరియంట్ ధర రూ.12,999గా కంపెనీ నిర్ణయించింది.



అమెరికాతో ట్రేడ్ డీల్.. మెరుగైన స్థితికి భారత్

న్యూఢిల్లీ:అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత ఆసియాలో భారత్ మెరుగైన స్థితికి చేరుకుందని జేఎం ఫైనాన్షియల్ (ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ) నివేదిక వెల్లడించింది ఈ ఒప్పందం భారత మార్కెట్లకు సానుకూలాంశమని పేర్కొంది. భారత కరెన్సీ బలపడటానికి దోహదం చేస్తుందని రాసుకొచ్చింది. భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్యఒప్పందం ఖరారైన సంగతి తెలిసిందే. ఈ డీల్ నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలు 18 శాతానికి తగ్గాయి. పాకిస్థాన్, చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి పలు ఆసియా దేశాలపై అగ్రరాజ్యం అమలుచేస్తోన్న సుంకాలతో పోలిస్తే ఇది తక్కువ కావడం గమనార్హం. “ఎగుమతులు పుంజుకుంటాయి. సుంకాలు తగ్గడం వల్ల అమెరికాతో భారత వాణిజ్య మిగులు తిరిగి పెరగడానికి మద్దతు లభిస్తుంది. ఎగుమతుల్లో పెరుగుదల దేశంలోకి డాలర్ ప్రవాహం పెగడానికి దోహదం చేస్తుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మెరుగుపడనుంది. ఇవన్నీ భారత ఈక్విటీలకు మరీ ముఖ్యంగా ఎగుమతి ఆధారిత రంగాలకు సానుకూలాంశాలు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే అధిక సుంకాలు ఎదుర్కొంటున్న పలు ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ స్థితి మెరుగపడింది. అయితే ఈ పరిణామాలతో మన దేశంలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు అమాంతం కాకుండా క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉంది” అని ఆ నివేదిక గుర్తుచేసింది. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ ఖరారయ్యింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్న సంగతి తెలిసిందే. భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు

ఎయిర్ ట్యాక్సీల టేకాఫ్-ల్యాండింగ్‌కు

రూఫ్‌టాప్

పట్టణ రద్దీ తగ్గించేందుకు అవకాశం
భారత పరిశ్రమల సమాఖ్య నివేదిక

న్యూఢిల్లీ:ఎయిర్ ట్యాక్సీల టేకాఫ్-ల్యాండింగ్ కోసం భవనాల పైకప్పులను (రూఫ్‌టాప్స్) ఉపయోగించడం ద్వారా, పెద్ద నగరాల్లో రద్దీని నియంత్రించి, రవాణా సమయాన్ని తగ్గించొచ్చని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలిపింది. ఈ సంస్థ రూపొందించిన 'నావిగేటింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ ఇన్ ఇండియా' నివేదిక ప్రకారం.. అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ (ఏఏఎం) వ్యవస్థలో ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ (ఇవీటీఓఎల్) ఎయిర్‌క్రాఫ్ట్‌లు/ఎయిర్ ట్యాక్సీలు అభివృద్ధి చెందుతున్నాయి. వాటి టేకాఫ్-ల్యాండింగ్‌లకు భవనాల పైకప్పులను వాడుకుంటే, మౌలిక సదుపాయాల కొరతను నివారించొచ్చు.ఏఏఎం కోసం వెంచర్ లీజింగ్, రంగం వారీగా మౌలిక సదుపాయాల నిధుల వంటి ప్రత్యేక ఫైనాన్సింగ్ సదుపాయాలను ఆర్థిక సంస్థలు పరిశీలించొచ్చు. దిల్లీ, ముంబయి, బెంగళూరు వంటి నగరాల్లో ఎయిర్‌ట్యాక్సీల రాకపోకలకు భవనాల పైకప్పులను వినియోగించడం, సమర్థ పరిష్కారాన్ని చూపుతుంది. ఇందుకోసం వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, టెక్ పార్కులు, నివాస టవర్లను ఎంచుకోవచ్చు.నిబంధనలు సవరించాలి: ప్రస్తుత నిబంధనలు పైకప్పుల నుంచి సాధారణ వాణిజ్య వర్టికల్ టేకాఫ్-ల్యాండింగ్‌లను అనుమతించవు. ఏఏఎం కోసం వీటిని సవరించాలి. డ్రోన్లు, మందుల సరఫరా- అవయవాల అత్యవసర రవాణా, ఎయిర్ అంబులెన్స్ వంటి సేవలకూ ఇవి ఉపయోగపడతాయి. దిల్లీ సమీపంలోని గురుగ్రామ్, కొత్తగా రాబోతున్న జెవార్ గేట్‌వేను కలిపే 65-75 కిలోమీటర్ల కారిడార్‌ను నమూనాగా తీసుకుని మన దేశంలో ఏఏఎం సాధ్యాసాధ్యాలను ఈ నివేదిక అంచనా వేసింది. ఈ ప్రాంతాలన్నీ జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో ఉన్నాయి. ఉత్తర్‌ప్రదేశ్ జెవార్‌లోని నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానుంది.



గాజియాబాద్ బాలికల ఆత్మహత్య కేసు..

కీలక విషయాలు వెలుగులోకి..

ముగ్గురు భార్యల 'కథ'తో గందరగోళం !

లక్నో:ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకున్న కేసులో కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. బాధితుల తండ్రి చేతన్ కుమార్ చెబుతున్న సమాధానాలు వాస్తవాలకు భిన్నంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. తాను వివాహం చేసుకున్న మహిళలు ముగ్గురూ అక్కాచెల్లెళ్లుఅని అతడు మొదట పేర్కొన్నాడని తెలిపారు. అయితే దర్యాప్తులో చేతన్ భార్యలు ఒకే కుటుంబానికి చెందినవారు కాదని.. మూడో భార్య టీనా 2018లో అతడి వద్ద ఉద్యోగినిగా పని చేసినట్లు తేలిందన్నారు. అనంతరం వారు వివాహం చేసుకున్నారని.. అప్పటికే చేతన్‌కు రెండు వివాహాలు జరిగాయని అన్నారు.2010లో సుజాతను వివాహం చేసుకున్నానని.. తమకు పిల్లలు పుట్టకపోవడంతో 2013లో హీనాను వివాహం చేసుకున్నట్లు అతడు విచారణలో పేర్కొన్నాడు. అయితే మొదటి భార్య కుమార్తెకు ప్రస్తుతం 16 ఏళ్ల వయసు ఉండడంతో అతడు చెబుతున్న మాటలపై అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. దీంతో వివాహ పత్రాల ఆధారంగా ముగ్గురితో చేతన్‌కు ఏ సంవత్సరాల్లో వివాహం జరిగిందనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా, 2015లో చేతన్ సహజీవన భాగస్వామి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నకొద్దీ చేతన్ వివాహాల విషయంలో కొత్త విషయాలు బయటకు వస్తుండడంతో విచారణలో గందరగోళం నెలకొంటుందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు వారు త్రిబుల్ బెడ్‌రూం ప్లాట్‌లో నివసిస్తున్నప్పటికీ ఘటన జరిగిన సమయంలో అందరూ ఒకే గదిలో నిద్రించడం అనుమానాస్పదంగా ఉందన్నారు. ఆర్థిక సమస్యలు, అప్పుల కారణంగా కొన్నేళ్ల క్రితమే తమ పిల్లలను స్కూల్ మానిపించినట్లు చేతన్ చెప్పడం, వారు ఆత్మహత్య చేసుకోవడానికి కొన్ని రోజుల ముందు వారి ఫోన్లను విక్రయించడం కూడా పలు అనుమానాలకు దారితీస్తోంది. దీంతో ఆ ఫోన్‌లలో ఉన్న సమాచారాన్ని తెలుసుకునేందుకు వాటి ఐఎంఈఐ నంబర్ల సాయంతో రికవరీ చేస్తున్నట్లు తెలిపారు.

నరవాణే బుక్ భయం వల్లే ప్రధాని సభకు రావడం లేదు

మీరెందుకు అలా చేయడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే రాసిన పుస్తకం పట్ల మోదీకి భయం ఉన్నట్లు తెలిపారు. నరవాణే పుస్తకాన్ని పబ్లిష్ చేయలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అన్నారని, కానీ తమ వద్ద ఆ బుక్ కాపీ ఉన్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు.

యురేనియం శుద్ధిపై తగ్గేదిలేదు

అణు కార్యక్రమంపై భవిష్యత్ సంప్రదింపులకు బాటలు వేసేందుకే ఇరు దేశాలు ఈ చర్చల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. అయితే, ఇదే సమయంలో గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తమ సైనిక మోహరింపును పెంచుతోంది. అణు ప్రణాళికలకు సంబంధించి ఇరాన్‌పై ఒత్తిడి పెంచే ఉద్దేశంతోనే ఈ మోహరింపులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఒకవేళ చర్చలు విఫలమైతే దాడులకు దిగుతామని అగ్రరాజ్యం సంకేతాలిచ్చింది. ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి.

కొత్త లేబర్ కోడ్.. కొంగొత్త అవకాశాలు

న్యూఢిల్లీ:వ్యాపార సంస్థలు మెట్రో నగరాల వెలుపలకు విస్తరిస్తుండటం, కొత్త కార్మికచట్టం వంటివి చిన్న నగరాల్లో నియామకాలు పెరిగేందుకు కారణమవుతున్నాయని బ్లూ, గ్రే-కాలర్ రిక్రూట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ వర్క్‌ఇండియా నివేదిక తెలిపింది. మూడు-నాలుగో అంచె నగరాల్లో ఇలాంటి ఉద్యోగ నియామకాలు గరిష్ఠంగా 56% వరకు పెరిగాయని పేర్కొంది. కొత్త చట్టం వల్ల నియామకాలు ఆగిపోతాయన్న భయాలు వ్యాపించినా.. నిబంధనలు అమల్లోకి వచ్చాక మొత్తం ఉద్యోగ నియామకాలు 8.4% పెరిగాయని తెలిపింది. నివేదిక ప్రకారం..ఉద్యోగ నియామకాలు కొల్హాపుర్‌లో 56.3%, ఉదయపుర్‌లో 55.3%, గోవాలో 23.6%, విజయవాడలో 20.2%, కోచిలో 17.7%, కోయంబత్తూరులో 14.1%, రాయ్‌పుర్‌లో 13.9% వృద్ధి చెందాయని నివేదిక తెలిపింది. సమష్టిగా ఈ నగరాల్లో ఉద్యోగావకాశాలు 12-15 శాతం లేదా అంతకంటే ఎక్కువగా వృద్ధి చెందుతున్నాయి.

ఏఐలో మనకు చిన్న మోడళ్లే మేలు

ఖరీదైన పెద్ద ఎల్ఎల్ఎంలు వద్దు
జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు

న్యూఢిల్లీ:కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మన దేశం ఈ మోడళ్లను అనుసరించడం లేదా ఇలాంటివి ఆవిష్కరించేందుకు పోటీపడటం చేయకూడదని జోహో వ్యవస్థాపకుడు, శాస్త్రవేత్త శ్రీధర్ వెంబు అభిప్రాయపడ్డారు. ఇందుకు బదులుగా తక్కువ శక్తి - మూలధనంతో అభివృద్ధి చేయగలిగే చిన్న మోడళ్లపై భారత్ దృష్టి పెట్టాలని సూచించారు. ఈనెల 16-20 తేదీల్లో దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ జరగనున్న నేపథ్యంలో, శ్రీధర్ ఇలా వ్యాఖ్యానించారు. అత్యంత అధునాతన కంప్యూట్ మౌలిక సదుపాయాలు, మూలధనానికి పరిమిత సౌలభ్యం ఉండటంతో ఏఐ మోడళ్ల అభివృద్ధి సవాలుగా మారిందని ఇటీవలి ఆర్థిక సర్వే పేర్కొంది. మన పరిస్థితులకు అనుగుణమైన ప్రాజెక్టులు చేపట్టాలనే దిశగానే వెంబు వ్యాఖ్యానించారు. వీటికి దూరంగా ఉండాలి: ప్రపంచంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, డేటా, ఆవిష్కరణల్లో దూసుకెళ్తున్న అతిపెద్ద, కీలక కంపెనీలను 'బిగ్ టెక్'గా పిలుస్తున్నారు. ఇలాంటి సంస్థలు నిర్మించిన భారీ ఏఐ మోడళ్లకు 50-100 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4.5-9 లక్షల కోట్ల) ఖర్చయింది. వీటిని నిర్వహించడానికి అధిక ఇంధన శక్తి అవసరం. ఇటువంటి పరిస్థితుల్లో వీటికి దూరంగా ఉండటమే మంచి ఆలోచన అవుతుంది. ఇంధనం అవసరం ఎక్కువ ఉండే మోడళ్లను అనుసరించే బదులు, మన మేధస్సును ఉపయోగించుకుని చిన్న, సమర్థవంత ఏఐ నమూనాల పరిశోధన, అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టాలి. భారీ ఎల్ఎల్ఎంలకు అధిక మూలధనం అవసరం. అంత పెట్టలేం కనుక, ఈ పోటీకి మనం దూరంగా ఉండటం మంచిది. దీని బదులుగా చిన్న, విభిన్న విధానాలను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఏఐ పరిశోధన, అభివృద్ధికి గణనీయ అవకాశాలు ఉన్నాయి. చిన్న మోడళ్లు, ఇతర విధానాలు సహా సమర్థ ఇంధన శక్తి పద్ధతులను జోహో అనుసరిస్తోంది. ఏఐలో భారీ ఎల్ఎల్ఎంలు కాకుండా ఇతర విధానాలూ ఉన్నాయి. వాటిలో పెట్టుబడుల ద్వారా మంచి ఫలితాలు సాధించొచ్చు' అని వెంబు వెల్లడించారు.

వేములవాడ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (జనంసాక్షి): వేములవాడ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 1 వార్డు సంగ హన్మవ్వ, 2 వార్డు లింగంపల్లి జ్యోతి,16 వార్డు కూరగా యలు శ్రీశైలం,17 వార్డు అక్కి గణేష్ ,24 వార్డు అన్నారం శ్రీనివాస్,25 వార్డు కొక్కుల బాలకృష్ణ, 26 వార్డు సిర్రం శిరీష,,27 వార్డు బుట్టి లావణ్య,28 వార్డు గోపన్నగారి మాధవిలతలకు మద్దతుగా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడకు చేసింది ఏమీ లేదన్నారు. బస్సాసుర ప్రమాణాలు చేసి మన తలపైనే అభివృద్ధి పేరుతో అప్పుల భారం మోపారన్నారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ 150 కోట్లు మం జూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు రూ 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అన్నారు.పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుండి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3.6 కిలోమీటర్ల పరిధిలో 146 పోల్స్‌తో సుందరీకరణ పనులకు సుమారు రూ 2 కోట్ల 65 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద రూ 1 కోటి మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో నిధులు విడుదల వుతున్నాయన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగం గా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం రూ.4 కోట్ల 20 లక్షలు మంజూరు చేయించా మన్నారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి రూ 1 కోటి 40 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. దసరా పండు గ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా రూ 35 లక్షలతో పనులు చేపట్టినట్లు వివరిం చారు. వేములవాడలోని ప్రజలు జరుగుతున్న అభివృద్ధిని గమనించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.వేములవాడలో గంగపుత్రులు,గంగమ్మ తల్లి భక్తు లు 20 ఏళ్లుగా ఎదురు చూస్తున్న బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని,బ్రిడ్జి నిర్మాణం చేయ డం ద్వారా భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. గత 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న షాదీఖానా నిర్మాణానికి రూ 80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఈ నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చా రు. గత పాలకులు కేవలం ప్రొసీడింగ్స్ ఇచ్చి పనులు చేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు.తమ ప్రభుత్వం మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలోనే వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ 1000 కోట్ల నిధులు తీసుకువచ్చామని, ఇది చరిత్రాత్మ కమన్నారు. కులమతాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా దళితుల కోసం రూ 1.30 కోట్లతో అంబేద్కర్ భవన్, బీసీల కోసం రూ1.30 కోట్లతో బీసీ భవన్, గిరిజనుల కోసం ఎస్టీ భవనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుం డా నివారించేందుకు రూ 10 కోట్లతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్

ప్రభుత్వం చేసిందని ఇది చూసి ఓర్వలేకనే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ పైన అసత్యపు ఆరోప ణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు.

కేటీఆర్ అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

కేటీఆర్ వేములవాడ వచ్చి నోటికి వచ్చిన మాటలు మాట్లాడారని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. గతం లో కెసిఆర్ ఏటా రాజన్న ఆలయానికి రూ 100 కోట్లు ఇస్తానని మోసం చేస్తే ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.150 కోట్లు కేటాయించి రాజన్న ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా జరిగేలా చూస్తు న్నారన్నారు. రానున్న 1000 సంవత్సరాల పాటు ఉండే లా ఆలయ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.పేదవారు ఎమ్మెల్యేగా గెలిస్తే కేటీఆర్ చూస్తూ ఓర్వలేకపోతున్నార న్నారు. మీ అయ్యా ఇచ్చిన మాట తప్పినందుకు వేముల వాడ ప్రజలకు మీరు క్షమాపణ చెప్పాలన్నారు. వేముల వాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడు తున్నా మన్నారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయ డమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగ తోందన్నారు. గతంలో వేములవాడ మున్సిప ల్‌ను బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చారని, అలాగే బీజేపీకి అవకా శం ఇచ్చినప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకోవా లన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిచి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తేనే వేములవాడ మరింత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- 21 ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి) ; ప్రజల వద్ద నుండి ఫిర్యా దులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వరన్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు. సోమ వారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమ స్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూ ర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసర మైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు

న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుం దన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందు పరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలం దిం చడం జరుగుతు ందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి): జిల్లా లోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ ల్లో ఎన్నికలు నిర్వహించ నున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందురోజు (ఈనెల 10వ తేదీన మంగళవారం) అలాగే పోలింగ్ రోజున (ఈనెల 11వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన

బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశా ల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లా లోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

మంత్రి పొన్నం సుడిగాలి పర్యటన

- కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి): కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు రోజులుగా నగరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన పలు ప్రచార సభలలో, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల పిసిసి సమన్వయకర్త హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కరీంనగర్ అస్సెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, తో పాటు పలువురు ముఖ్య నేతలతో కలిసి సమావేశాలలో పాల్గొన్నారు. శుక్రవారం రోజున 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచకొండ చక్రధర్ రావు, 46వ డివిజన్ మల్లికార్జున రాజేందర్ 6వ డివిజన్ కపిల్

మాధవ్, 25డివిజన్, 26వ డివిజన్ గంట శ్రీనివాస్, వైద్యుల అంజన్ కుమార్ 66వ డివిజన్ మాచర్ల ప్రసాద్ 37,38,56వ మంద రజిత, దేశ బోయిన హారిక, గూడూరి శారద 62వ డివిజన్ నాగ సముద్రాల సంధ్య 15వ డివిజన్ కంకణాల అనురాధ 23వ డివిజన్ సీతారాంపూర్ గుమ్మడి రాజకుమార్ లకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలలో పాల్గొన్నారు. అలాగే నేడు 47వ డివిజన్ బండపల్లి శ్వేత, 21వ డివిజన్ వరాల నరసింహం, 19వ డివిజన్ జక్కుల నాగరాణి, 43వ డివిజన్ రుద్రాక్ష మాధవి 40వ డివిజన్ బత్తిని శ్రీదేవి, 9,10,39 పడిశెట్టి వసంతలక్ష్మి, కోడూరి రవీందర్ గౌడ్, వేముల శ్రీనివాస్ లను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

బీజేపీ, బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందం

ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి

కరీంనగర్ జిల్లా బ్యూరో (జనంసాక్షి): ప్రజలు సింహం గుర్తు మీద ఓటు వేయాలని ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్‌లో ఫార్వర్డ్ బ్లాక్ మెజారిటీగా 26 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, బీజేపీ, బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందం చేసుకుందని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలయంలో ఏఐఎఫ్ బి జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజి రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజల కోసం ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే బీజేపీ నేత బండి సంజయ్ కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

బిజెపికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కనీసం 26 సీట్లు గెలుస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జాగృతి అధ్యక్షులు గుంజపాడుగు హరిప్రషాద్, ఫార్వర్డ్ బ్లాక్ నగర అధ్యక్షులు సత్యారావు, నాయకులు ముత్యాల విజయ్ కుమార్, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు వరాల శ్రీనివాస్, వైష్ణవి, రాజు కుమార్, శీలం శ్రీనివాష్, జాగృతి నాయకులు జూతది శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వ హయాంలో ఆకాశానికి బంగారం, వెండి

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల నర్మదా నర్సయ్య, రవీందర్ లకు మద్దతుగా సోమవారం వినాయక నగర్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ నాతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పేదల దగ్గర దోచుకుని పెద్దలకు పంచి పెట్టడమే బిజెపి సిద్ధాంతంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండి మరింత బలం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని కోరుకుంటూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు ఒక బాధ్యతగా తీసుకొని తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ ప్రజలను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి, కరీంనగర్ కాన్టోన్మెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, 11వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల నర్మదా నర్సయ్య, నాయకులునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

45 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం

- ఒక్క ఛాన్స్ ఇవ్వండి ... మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి.
- కరీంనగర్ తీగలగుట్టపల్లి, చింతకుంట ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి): కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ గా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మొత్తం 66 డివిజన్లకుగాను బీజేపీ 45 స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ ప్రజల రక్షణ కవచంగా మారి భూకబ్జాదారులు, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజైన సోమవారం కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి, చింతకుంటలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ అభ్యర్థి సాధినేని లావణ్య, 14వ డివిజన్ అభ్యర్థి గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ అభ్యర్థి సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్ తోపాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్న ఈ మీటింగ్ లో బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. కరీంనగర్ కు రూ.50 కోట్ల నిధులను తాజాగా కేంద్రం విడుదల చేస్తే 14, 15 డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.7 కోట్లు కేటాయించిందని, కరీంనగర్ ఎన్నికల్లో కరీంనగర్ లో బీజేపి గెలుపు పక్కా 66 డివిజన్లలో 45 స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ప్రజలంతా ఇప్పటికే డిసైడ్ అయ్యారు. ఈసారి వార్ వన్

సైడే బీజేపికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

ఆర్థిక అవగాహన పెంపొందించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ల ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల బ్యూరో ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సంద ర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొం దించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారా న్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవైసీ – సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగులి అనే థీమ్‌తో పాటించాలని ప్రతిపాదించారని తెలి పారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ), సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ), కేవైసీ సంబంధిత మోసా లు, మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లా స్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎం ఎస్‌లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికా ర్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు ఉన్నారు.

పోలింగ్ సందర్భంగా

ప్రచార కార్యక్రమాలపై నిషేధం

- పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం దుకాణాలు మూసివేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నిక ల సంఘం నియమా వళిని అ నుసరిస్తూ మున్సిపల్ ఎన్ని కలు జరుగనున్న పరిధిలో సోమవారం రోజు (ఫిబ్రవరి 09వ తేదీ) సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేం త వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న మద్యం దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

నిర్మల్ మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరవేస్తాం

బిజెఎల్పీ నేత,నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్, (జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల్లో తప్పకుండా నిర్మల్ మున్సిపాలి టీలో కాషాయ జెండా ఎగరవేస్తామని శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ పట్టణంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్‌రావు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ ఉత్సాహం చూస్తుంటే తప్పకుండా నిర్మల్ మున్సిపాలి టీలో కాషాయ జెండా రెపరెపలాడ బోతుందని తెలుస్తుందన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు దొందు దొందేనని ,ఈ రెండు పార్టీలు ఎంఐఎం పార్టీకి మద్దతిస్తున్నాయని తెలిపారు.ఇది పాత బస్తీ కాదని,నిర్మల్ అడ్డా బిజెపి గడ్డ అని మరొకసారి తెలిపారు.ఎన్ని అవకతవ కలు చేసినా నిర్మల్ లో బిజెపి పార్టీ కచ్చితంగా గెలుపబోతుందని నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయని ఆయన తెలిపారు. తప్ప కుండా 37 వార్డులలో బిజెపి పార్టీ అభ్యర్థు లు గెలుస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో ఆనాడు రజాకార్లు చేసిన మోసాలు ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని, ఏ విధంగా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు.గతంలో పరిపాలించిన నాయకులు నిర్మల్లో భూక బ్జాలు,చెరువుల ఆక్రమణ,గుట్టలు,ఖాళీ స్థలా లను కబ్జా చేసుకున్న విషయం

అందరికీ తెలిసిందని తెలిపారు.నిర్మల్ పట్టణ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ధర్మరక్షణ కోసం బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని తెలిపారు.ఈనెల 11వ తేదీన ప్రజలు ఓటు వేసే ముందు మరొకసారి ఆలోచించి బిజెపికి ఓటు వేయాలని ఆయన కోరారు.

మారెమ్మ తల్లి దేవాలయ భూములను కాపాడాలి

తాసిల్దార్ ఇక్బాల్‌కు వినతి

వరంగల్ ఈస్ట్ ,ఫిబ్రవరి 09 (జనంసాక్షి): వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శంభునిపేట బుడగ జంగాల కాలనీలోని మారెమ్మ తల్లి దేవాలయ భూములను కబ్జాదారుల నుండి కాపాడా లని కోరుతూ కిలా వరంగల్ మండల తహసిల్దార్ ఇక్బాల్ కు బేడ బుడగ జంగాల కుల సంక్షేమ సంఘం నాయకులు సోమ వారం వినతిపత్రం అందించారు. గ్రామ కుల దేవతలైన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ తల్లి, శ్రీ శ్రీ కొండపర్తి పోచమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవతలను గత 150 ఏళ్లుగా పూర్వీకులు పెద్దలు కొలుస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఇట్టి స్థలాన్ని ఎవరికి కేటాయించకుండా

తమ బేడ బుడగ జంగాలకు కేటాయించాలని వినత

కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితోనే

- ఐదేండ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం
- స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులను పూర్తి చేస్తాం : కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ (జనంసాక్షి) : నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషితోనే గడిచిన 5 ఏండ్లలో గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో మేయర్ అధ్యక్షత స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎజెండా అంశాలను చర్చించే ముందు స్టాండింగ్ కమిటీ సభ్యులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కమిషనర్ ఆర్వి కర్ణన్, అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... దేశంలోనే అతిపెద్ద నగరపాలక సంస్థ జీహెచ్ఎంసీకి మేయర్‌గా పనిచేయడం గర్వంగా ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. తన పదవీకాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు , కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలిగామని తెలిపారు. తనకు సహకరించిన కార్పొరేటర్లు, అధికారులకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, క్లిష్టమైన కాలంలోనూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. జిహెచ్ఎంసి వార్డుల పునర్వ్య వస్థీకరణకు సంబంధించి ప్రత్యేక సెషన్‌ను నిర్వహించి సభ్యుల అభ్యంతరాలను స్వీకరించామని చెప్పారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిన అభివృద్ధి పనులన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. సహకరించిన అందరికీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

అహ్మదాబాద్, రాజ్ కోట్ స్టడీ టూర్ రిపోర్ట్

ఇటీవలే మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నాయకత్వంలోని కార్పొరేటర్ల బృందం అహ్మదాబాద్, రాజ్ కోట్ స్టడీ టూర్ చేసిన విషయం తెలిసిందే. ఈ స్టడీ టూర్‌లో తాము అహ్మదాబాద్, రాజ్ కోట్ పురపాలికల్లో గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర స్టడీ టూర్ నివేదికను స్టాండింగ్ కమిటీ ముగిసిన అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్టాండింగ్ కమిటీ సభ్యులు కమిషనర్ ఆర్ వి కర్ణన్‌కు అందజేశారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు మేయర్, కమిషనర్లను ప్రశంసించారు. ఇరువురిని శాలువాతో సత్కరించారు.

ప్రజావాణి వినతుల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

మియాపూర్ సర్కిల్ ఉప కమీషనర్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతూ ఆయా సమస్యలపై వినతులను సమర్పిస్తుం టారని, వాటి సత్వర పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో ముందుకు సాగాలని మియాపూర్ సర్కిల్ ఉపకమీషనర్ డి. శశిరేఖ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప కమిషనర్ డి.శశిరేఖ ప్రజావాణి అందిన వినతులపై ప్రత్యేక దృష్టిని సారించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, యూబిడి, వెటర్నరీ, సానిటేషన్ విభాగాల అధికారులంతా ప్రజావాణిలో నమోదయ్య ఫిర్యాదులను ప్రత్యేకంగా పరిగణించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 24 వినతులు రాగా... టౌన్ ప్లానింగ్ విభాగంలో 16 ఇంజనీరింగ్ భాగం నుండి 5, యుబిడి నుండి 01, రెవెన్యూ విభాగం నుండి 02 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి అత్యంత కీలకమైన వేదికన్నారు. ప్రజావాణి సందర్భం గా అర్జీదారులనుండి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణను నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుడిసి ఆదే శించారు. అర్జీల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి వినతిని విధిగా సర్కిల్ కార్యాలయంలోని రికార్డులలో నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు సమాచారం అందించాలని ఉప కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగం ఏఎంసి బిక్షపతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాణి, డిఈ వశీధర్, ఏవో శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఎస్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ విభాగం నుండి శ్రీదేవి, ఎటబాలజీ విభాగం ఆర్.చిన్న, యుబిడి సెక్షన్ నుండి సతీష్ బాబు, యుసిడి సెక్షన్ వీణ, ఎలక్ట్రికల్ సెక్షన్ నుండి శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. శేరిలింగంపల్లి సర్కిల్ ఏసిపి కి 8 ఫిర్యాదులు అందగా, డిప్యూటీ ఎగ్జిక్యూ టి వ్ ఇంజనీర్ కు 01, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి ఒక ఫిర్యాదు అందినట్లు డిసి వివరించారు. వీటిని వీలైనంత త్వరగా పరిష్కరి స్తారని డిసి మీడియా ప్రతినిధులకు వివరించారు.

రూ.115.85 కోట్లతో ఉప్పల్ నియోజకవర్గంలో భారీ అభివృద్ధి పనులు

నేడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు

ఉప్పల్, (జనంసాక్షి): ఉప్పల్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.115.85 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఈ నెల 10న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభోత్సవ నిర్వహించనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

కాప్రా డివిజన్

కాప్రా డివిజన్ పరిధిలో రూ.5 కోట్లతో సాయి బాబా నగర్ (హిందూ, ముస్లిం, క్రైస్తవ) సమాధి స్థలాలు, ఎల్లారెడ్డిగూడ సమాధి స్థలం, వంపుగూడ (హిందూ,ముస్లిం) సమాధి స్థలాలు, అమ్ముగూడ సమాధి స్థలాల్లో మౌలిక పౌర సదుపాయాలు కల్పించనున్నారు.అదేవిధంగా రూ.17.80 కోట్లతో గెలీలియో నగర్‌లో క్రీడా మైదానం అభివృద్ధి, వల్వార్ నగర్, కందిగూడ ఫుట్‌బాల్ మైదానాల అభివృద్ధి, వివిధ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, వర్షపు నీటి పారుదల పైపులైన్ పనులు చేపట్టనున్నారు. చర్లపల్లి డివిజన్‌లో రూ.3.75 కోట్లతో డీమార్ట్ రోడ్డు మీదుగా పోచమ్మ ఆలయం వరకు, అక్కడి నుంచి కృష్ణారెడ్డి నగర్ ద్వారం వరకు కాంక్రీట్ కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే రూ.2.85 లక్షలతో సాయినగర్ ద్వారం నుంచి టీఐఎఫ్ఆర్ ప్రహరీ గోడ, కృష్ణారెడ్డి నగర్ రోడ్డు నెంబర్లు 1,2 వరకు కాంక్రీట్ కాలువ నిర్మించనున్నారు.రూ.3.13 కోట్లతో శ్రీ సాయి వెంకట్ ఎన్‌క్లేవ్, శివ సాయి నగర్, శ్రీనివాస ఎన్‌క్లేవ్, వీఎన్ రెడ్డి నగర్, సుబోధ య కాలనీ, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, సాయి కృష్ణ నగర్, ఇందిరా నగర్, నెహ్రూ నగర్‌లలో సిమెంట్ రోడ్లు నిర్మించనున్నారు.రూ.1.26 కోట్లతో జేఎంఆర్ అపార్ట్‌మెంట్ల నుంచి శివ సాయి గార్డెన్స్ వరకు 600 మిల్లీమీటర్ల వ్యాసం గల కాంక్రీట్ పైపు కాలువ నిర్మించనున్నారు.అలాగే రూ.5.50 కోట్లతో చిన్న చర్లపల్లి వార్డు నెం. 3లో హిందూ, ముస్లిం, క్రైస్తవ సమాధి స్థలాల్లో ఆదర్శ సమాధి స్థలాల అభివృద్ధి చేపట్టనున్నారు.రూ.2.87 కోట్లతో లోకమాత కాలనీ, విద్యా మారుతి కాలనీ, ఐజీ కాలనీ, శివ సాయి నగర్, జ్యోతి నగర్, మధుసూ దన్ రెడ్డి నగర్‌లలో సిమెంట్ రోడ్లు నిర్మించనున్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో రూ.9 కోట్లతో బండబావి వద్ద బహుఉపయోగ ఇండోర్- అవుట్‌డోర్ క్రీడా సముదాయం నిర్మించనున్నారు. ఉప్పల్ డివిజన్ఉప్పల్ డివిజన్‌లో రూ.2 కోట్లతో ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.రూ.8 లక్షలతో ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛమైన తాగునీటి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు.రూ.12.61 కోట్లతో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి రామంతాపూర్ చెరువు వరకు వర్షపు నీటి కాలువ నిర్మించనున్నారు. రూ.22.38 కోట్లతో నాచారం హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు నుంచి ఉప్పల్ నల్ల చెరువు వరకు మురుగు నీటి కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.10.20 కోట్లతో ఉప్పల్‌లో వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న సిమెంట్ రోడ్ల మరమ్మతులు, కాలువల నిర్మాణం చేపట్టనున్నారు.రూ.3.10 కోట్లతో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో సామాజిక మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీ స్థలాల రక్షణకు ప్రహరీ గోడ నిర్మించనున్నారు. అదేవిధంగా రూ.6 కోట్లతో ఉప్పల్‌లో పార్కుల అభివృద్ధి, పిల్లల ఆట పరికరాలు, బహిరంగ వ్యాయామ కేంద్రాలు, వాచ్‌మన్ గదులు, మరుగుదొడ్లు, నీటి సరఫరా, సుందరీకరణ పనులు చేపట్టను న్నారు.రూ.8.50 కోట్లతో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో క్రీడా సముదాయం భవనం నిర్మించనున్నారు.

పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకం

- అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- నల్లగొండ జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

మర్రిగూడ, ఫిబ్రవరి 9 (జనంసాక్షి): అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకం అని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మర్రిగూడ మండలం, సరంపేట గ్రామంలో అంగన్వాడి స్కూలును సందర్శించి పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలు-సంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, పోషణాహార వివరాలు, హాజరు పరిస్థితి తదితర అంశాలపై అక్కడ ఉన్న అంగన్వాడి ఆయాలతో వివరాలు తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని కి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఏం తిన్నారు? ఏం పెట్టారు? అని అడిగారు. దానికి పిల్లలు సమాధానం చెప్తూ పప్పు పెట్టారు అని చెప్పారు.ఏ ఫర్ ఆపిల్, బి ఫర్ బాల్, సిఫర్ క్యాట్ ,డిఫర్ డాగ్‌అని .1 నుండి 20 వరకు అంకెలు అడిగారు. కార్యక్రమంలో మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య , సిపిడిఓ సక్కుబాయి ,మునుగోడు సిడిపీవో కలెక్టర్ వెంట ఉన్నారు.

అక్రమాలకు చెక్...
నార్సింగ్ పార్కు స్థలం కాపాడిన హైడ్రా

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి): నార్సింగ్ సర్కిల్ పరిధిలోని సర్వే నెం. 300, 303, 306, 311, 313లకు సంబంధించిన సుమారు 1600 గజాల ప్రభుత్వ పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు కబ్జా నుంచి కాపాడారు.గత కొన్ని సంవత్సరాలుగా అరుణోదయ హౌసింగ్ సొసైటీకి చెందిన ఈ స్థలంలో నుంచి 1600 గజాల భాగాన్ని స్థానిక నాయకుడు అక్రమంగా ఆక్రమించి, చుట్టూ ఫెన్సింగ్ వేసి అమ్మేందుకు ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై కొందరు స్థానికులు రెవెన్యూ, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం అధికారులు రంగంలోకి దిగారు. అక్రమంగా వేసిన ప్రహరీని కూల్చివేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసి, భూమి ప్రభుత్వానికి చెందినదని సూచించే బోర్డులు ఏర్పాటు చేశారు. హైడ్రా తీసుకున్న ఈ నిర్ణయంతో పార్కు స్థలం పరిరక్షణకు భరోసా లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అన్నట్లుగానే మళ్లీ 2014కు ముందు రోజులు వచ్చాయన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో లాభం ఏమి జరిగిందో ఆలోచన చేయాలని అన్నారు.రాష్ట్రంలో మంత్రుల మధ్య సఖ్యత లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలవుతాయనే నమ్మకం పోయిందని పేర్కొన్నారు.అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు.సూర్యాపేట ప్రజలు చాలా చైతన్యవంతులని, అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, మరోమారు చైతన్యాన్ని చాటాలని కోరారు.

సీఓఈ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

విద్యార్థులు సమయానికి హాజరు కావాలని అధికారుల సూచన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఓఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా అధికారులు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను ఈ నెల 14న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.పరీక్ష ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించబడుతుంది. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకుని హాల్ టికెట్‌తో పాటు అవసరమైన పత్రాలు తీసుకురావాలని సూచించారు.గురుకుల పాఠశాలలు, కళాశాలలలో ప్రవేశాలకు సంబంధించి ఈ పరీక్ష కీలకమని అధికారులు తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన నిబంధనలు పాటిస్తూ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడించారు.

కెవైసీ మోసాలపై ఉద్యోగులకు
అప్రమత్తత ఎంతో అవసరం

ఆర్టీసీ విసి, ఎండీ వై.నాగిరెడ్డి ఐపీఎస్

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆర్టీసీ సౌజన్యంతో ఆర్టీసీ బస్సులు, టికెట్లపై అవగాహన కల్పిస్తున్న ఆర్బీఐ బ్యాంకు ఖాతాదారులు తమ కెవైసీ వివరాలను సకాలంలో అప్డేట్ చేసుకోవాలని కోరుతూ ఆర్బీఐ రూపొందించిన ప్రజా అవగాహన ప్రచార పోస్టర్ ను సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి, ఐ.పి.ఎస్ ఆవిష్కరించారు. సోమవారం బస్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్బీఐ అధికారులతో కలిసి ప్రచార పత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కెవైసీ అప్ డేట్ చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగా ఖాతాదారులలో ప్రతి ఒక్కరూ అప్డేట్ చేసుకోవడం ఎంతో అవసరమని, లావాదేవీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొన సాగుతాయనే విషయాన్ని ఉద్యోగులు మరవకూడదన్నారు. కె.వై.సి ప్రాధాన్యతను ఆర్బీఐ అధికారులు వివరిస్తూ ఆన్లైన్, ఏటీఎం, బ్యాంక్ బిజినెస్ కరెస్పాండెంట్ లేదా బ్యాంకు శాఖ ద్వారా కెవైసీ అప్డేట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

బస్ పాస్, టోల్ ఫ్రీ ప్రయాణం,
100% సబ్సిడీతో పరికరాలు ఇవ్వాలి

- జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వినతిపత్రం
- మీడియా అకాడమీ చైర్మన్‌కు జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం డిమాండ్లు

ఉప్పల్ (జనంసాక్షి) : జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం నాయకులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ప్రింట్ జర్నలిస్టుకు ల్యాప్టాప్, కెమెరా, వీడియో జర్నలిస్టులకు ల్యాప్టాప్‌తో పాటు వీడియో కెమెరాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అక్రిడేషన్ కార్డును ఆధారంగా చేసుకొని అన్ని టోల్ గేట్లలో ఫ్రీ టోల్ సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ--ప్రైవేట్ అన్ని ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టు లు సమాజానికి సమాచార వారధిగా పనిచేస్తున్న నేపథ్యంలో వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ వైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నుంచి వచ్చే జర్నలిస్టులకు ప్రత్యేకంగా రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించి, పూర్తి స్థాయి సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి మీడియా అకాడమీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.డి. సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, సీనియర్ పాత్రికేయులు, ఈసీ మెంబర్ తాంబూలం శ్రీనివాస్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలి

- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్
- ఓయూలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 2వ తెలుగు సాహిత్య మహాసభ

సికింద్రాబాద్ (జనంసాక్షి): విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలని ప్రముఖ కవి, రచయిత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కాలేజీ వేదికగా 2వ తెలుగు సాహిత్య మహాసభను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాహిత్యం లేకపోతే మనిషి మానవీయ గుణాల నుంచి దూరమవు తాడని అన్నారు. చరిత్ర, సామాజిక శాస్త్రాలు స్థల కాలాలను రికార్డు చేస్తాయి కానీ, అస్తిత్వం, సంస్కృతి, భావోద్వేగాలను ప్రోత్సహించేది సాహిత్యమే అని వివరించారు. సాహిత్యం చాలా పవర్ ఫుల్ అని, అందె శ్రీ, గద్దర్ లాంటి వారిని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి వారి సాహిత్యమే ఉపయోగపడిం దన్నారు. తెలంగాణ లిటరరీ కాంగ్రెస్ సమాజ మూలాలను కనుగొంటూ, కొత్త దృష్టికి వేదికగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రకాల సాహిత్యాన్నీ చదవాలని, ఏదీ నిషిద్ధం కాకూడదని, గత కాలపు సాహిత్య పరిణామాలను అధ్యయనం చేయాలని సూచించారు. సమాజంలో విచ్ఛిన్నం అవుతున్న పరిస్థితు లను సాహిత్యకారులు అన్వేషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ మొలుగారం కుమార్ మాట్లాడుతూ.. తెలుగు కేవలం సంభాషణ భాష మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, జీవన శైలి అని అన్నారు. టెక్నాలజీని వినియోగించి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, స్పీచ్-టు-టెక్స్ట్ వంటి ఏఐ ప్రక్రియల్లో తెలుగు భాషకు విస్తృత స్కోప్ ఉందన్నారు. పీహెచ్‌డీ అప్లికేషన్లు తెలుగు, ఇంగ్లిష్ భాషల్లోనే ఎక్కువగా వస్తున్నాయని, సినిమాలు, జానపదాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ.. సైన్స్ కాంగ్రెస్, హిస్టరీ కాంగ్రెస్ జరిగినట్లే తెలుగు లిటరరీ కాంగ్రెస్ కూడా జరపాలనే ఉద్దేశంతో ఈ మహాసభను ప్రారంభించామని చెప్పారు. ప్రైమరీ స్కూల్ టీచర్ల నుంచి యూనివర్సిటీ ప్రొఫెసర్ల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెల్దండ నిత్యానంద రావు, తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ లావణ్య, గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర రెడ్డి, తెలుగు సంపద సలహాదారు డాక్టర్ రేమిళ్ల మూర్తి, ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు, తెలుగు లిటరరీ కాంగ్రెస్ కన్వీనర్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ చంద్ర య్య, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల తెలుగు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల
కనుసన్నల్లో ఆక్రమణలు

ప్రజావసరాల స్థలాలను కాపాడాలంటూ వినతులు
హైడ్రా ప్రజావాణికి 72 ఫిర్యాదులు

హైదరాబాద్, (జనంసాక్షి): కాలనీల్లోని పార్కులు, ప్రజావ సరాలకు కేటాయించిన స్థలాలను కాపాడాల్సిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు.. వారే కబ్జాలకు తెదీస్తున్నారు. అసోసియేషన్ ప్రతినిధులుగా చెలామణి అవుతూ పార్కు స్థలం కొంత.. ప్రజావసరాలకుఉద్దేశించిన స్థలాలు గుట్టు చప్పుడు కాకుండా అమ్మేస్తున్నారు. పార్కులు, రహదారులు, పాఠశాలల క్రీడాస్థలాలు, కుల సంఘాలకు ఇచ్చిన స్థలాలు ఇలా కబ్జాలకు ఏదీ అనర్హం కాదు అనేట్టు మాయం చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తేవారిమీద దాడులు, లేదంటే కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని సోమవారం హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేశారు. స్థానిక అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని.. ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలుండడంలేదని పలువురు పేర్కొన్నారు. ఇలా హైడ్రా ప్రజావాణికి మొత్తం 72 ఫిర్యాదులు రాగా.. వాటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అప్పగించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 ఫిబ్రవరి 2026

కాంగ్రెస్‌కు కాదు.. బీఆర్ఎస్‌కు ఓటేయండి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్

సంగారెడ్డి, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల వేళ పఠాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్న మహిపాల్ రెడ్డి, పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి సహా కొందరు అనుచరులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తమ నియోజక ¯వర్గానికి ఎలాంటి ప్రయోజనాలు రాలేదన్న కారణంతో.. మహిపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఆయన అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరతారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మహిపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్

- మున్సిపల్ ఎన్నికల వేళ ఎక్సైజ్ శాఖ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టుదలతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.

రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

- మహిళతో సంబంధంపై ఆర్జేడి నేత తేజ్‌ప్రతాప్

పాట్నా, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా పదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు. అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అది అప్పట్లో వైరల్‌గా మారింది. దీనిపై తేజ్‌ప్రతాప్ స్పందిస్తూ.. ఎవరో తన సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేశారని అన్నారు. ఆ పోస్టులోని ఫొటో సైతం ఎడిట్ చేసినదేనని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పుడు వారికి కుమార్తె పుట్టినట్లు వార్తలు రావడం గమనార్హం.

చిత్రకళా పోటీల్లో ఆదోని కళాకారుడికి అవార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : ఆదోని చిత్ర కళాకారుడు కిరాకి అరుదైన పురస్కారం దక్కింది ఆయనను ఆదోనిలో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రియేటివ్ హార్ట్స్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో హైదరాబాద్ లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలలో నిర్వహించిన జాతీయస్థాయి చిత్రకళా పోటీలు జరిగాయన్నారు. తాను గీసిన జల్లికట్టు చిత్రాన్ని ప్రదర్శనలో ఉంచామన్నారు. ఈ ప్రదర్శన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు జానపద కళా విలువలు అనే కాన్సెప్ట్‌తో జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి చిత్రించిన పలువురు చిత్రకారుల చిత్రాలను ప్రదర్శనలో ఉంచారన్నారు. అందులో ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఐనా యన్.కీర వేసిన చిత్రం ఎన్నికై ప్రదర్శించబడిందన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, ఒడిశా, తదితర రాష్ట్రాల నుండి దాదాపు 350 మంది మహా మహా చిత్రకారులు పాల్గొనగా అందులో 40 చిత్రాలు చిత్రకళా ప్రదర్శనకు ఎంపిక చేయడం అందులో తాను వేసిన జల్లికట్టు చిత్రం ఎన్నికకావడం చాలా సంతోషాన్నించిందన్నారు. మూడవ రోజు అనగా 8వ తేదీన ముఖ్య అతిథులు ప్రముఖ సాహితీవేత్త, రచయిత బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్, ఏపి సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్మన్ తేజస్వీ పొదపాటి, దక్షిణకాళీ చిత్రం హీరో సుబ్బు చంద్రగిరి, కవి సుబ్బు ఆర్ వి, ప్రముఖ చిత్రకారులు చిత్రకళాబ్రహ్మ శేషబ్రహ్మం, చిత్రకళాతపస్వి శివప్రసాద్ దాకోజి చేతుల మీదుగా తనను 'గోల్డన్ స్ట్రోక్ అవార్డు'తో సన్మానించారన్నారు. అంతటి మహా ఉద్దండుల చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ చిత్రకళా పోటీలు, ప్రదర్శన నిర్వహించిన క్రియేటివ్ హార్ట్స్ అకాడమి వ్యవస్థాపకులు ప్రముఖ చిత్రకారులు చిత్రకళా సార్వభౌమ బిరుదుతో సత్కరించబడిన అంజి అకొండి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'మధిర'ను మోడల్‌గా చేస్తా

- రాజకీయాలు కాదు అభివృద్ధి కావాలి
- మధిర అభివృద్ధి పనులకు అనుమతులు వచ్చాయి.. అమలుకు మంచి పాలకవర్గం కావాలి
- మధిర పట్టణ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మధిర ఫిబ్రవరి 9 (జనంసాక్షి): మధిరను రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా, రాజకీయాలు కాదు అభివృద్ధి కావాలి, మధిర ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేను సిద్ధంగా ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్ షోకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మధిర పట్టణ అభివృద్ధికి అవకాశం లభిస్తుందన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో లేమని, అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నిధులు మంజూరు చేయలేదని, మున్సిపాలిటీ పాలకవర్గం కూడా కాంగ్రెస్ చేతిలో లేకపోవడంతో వారు అభివృద్ధి చేయలేక పోయారని ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అదృష్టవశాత్తు తాను డిప్యూటీ సీఎంగా ఉన్నానని, ప్రత్యేకంగా తాను ఆర్థిక, విద్యుత్తు, ప్రణాళిక శాఖలు చూస్తున్నానని మధిర పట్టణ అభివృద్ధికి ఇది ఒక చక్కని అవకాశం అని తెలిపారు. మధిర సమగ్రాభివృద్ధికి అనేక రకాల పనులకు అనుమతులొచ్చాయని, ఆ పనులన్నీ చక్కగా ప్రణాళికా ప్రకారం నిరుపయోగం కాకుండా పూర్తి చేయాలంటే మంచి పాలకవర్గం ఉండాలి అందుకే అన్ని విధాల ఆలోచించి బరిలో దింపిన కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పట్టణంలోని అన్ని వర్గాల నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రముఖులను ఎంపిక చేసి మధిర పట్టణ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేసి వారి సలహా సూచనలతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కోసం ఎన్ని వేలకోట్లయినా ఖర్చు చేస్తామని భరోసా ఇచ్చారు. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో వారికి ప్రత్యేకంగా స్థలాలు కేటాయిస్తామన్నారు. మధిర పట్టణ ఓటర్ల అమూల్యమైన ఓటు వృధాగా పోనివ్వను మధిర పట్టణ అభివృద్ధి ఎందుకు ఆగుతుందో చూద్దామని, మధిర పట్టణ అభివృద్ధి రథం ఆగదని అన్నారు. పిల్లలు చదువుకోవడానికి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాల కోసం నైపుణ్యం ఆధారిత పాలిటెక్నిక్ కళాశాల, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మధిరలో ఏర్పాటు చేశామని తెలిపారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలు చేపట్టామన్నారు. పోటీ పరీక్షల కోసం మన బిడ్డలు హైదరాబాద్కు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండటం కోసం మధిర డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేశాం రాష్ట్రంలోనే ఉత్తమ ఉపాధ్యాయులతో ఆన్లైన్లో పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నామని తెలిపారు. భారీ వరదలు వస్తే మధిర పట్టణంలోకి నీరు రాకుండా ఏటి పొడవునా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. సాయంత్రం వేళ కుటుంబంతో వెళ్లి ప్రశాంతంగా గడిపేందుకు ఏటి పొడవునా వాకింగ్ ట్రాక్ చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈదురు గాలులు భారీ వర్షం వచ్చిన రేపు పాటు కరెంటు పోకుండా ఉండేందుకు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ద్వారా కరెంటు సరఫరా అయ్యే వ్యవస్థను నెలకొల్పుతున్నట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డి మళ్లీ జైలుకు వెళ్లడం ఖాయం

- ఓటుకు నోటు కేసులో ఏనాటికైనా శిక్ష తప్పదు
- సాక్ష్యాలు ఉండకూడదనే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను తగులబెట్టారు
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (జనం సాక్షి): ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి కి ఏనాటికయినా జైలు శిక్ష తప్పదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మెదక్ పట్టణంలోని రామదాస్ చౌరస్తా వద్ద ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫోరెన్సిక్ ల్యాబ్ జరిగిన అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డికి త్వరలోనే జైలు శిక్ష ఖాయమన్నారు. జైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చినందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైదరాబాద్ లో ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేశాడన్నారు. పోలీసుల సహకారంతో ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ లో పేదల బతుకులు కూల్చి, జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేశాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్ లోనే పోలీసులు ఈ దహన కాండ జరిగినదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసింది గుండు సున్నా అన్నారు. మిర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్ పోయిండు ముఖ్యమంత్రి కానీ, మెదక్ కు వచ్చేందుకు ముఖం లేదన్నారు. ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు వేసి మాట తప్పిండు కాబట్టి ఆయనకు రావడానికి భయం పుట్టుకుందన్నారు. రుణమాఫీ చేస్తానని మెదక్ లో ఏడుపాయల అమ్మవారి పై ఒట్టు వేసి మాట తప్పి మోసం చేసిండన్నారు. రైతు బంధు ఎగ్గొట్టి, రాష్ట్రంలో ఎరువుల కరువు రేవంత్ రెడ్డి తెచ్చిండన్నారు. రేవంతు బూతులు మాట్లాడటం తప్ప ఒక్క మంచి పని చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో రంజాన్ వచ్చిందని, కానీ ముస్లిం లకు పండగ తోఫా కూడా ఇవ్వడం లేదన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం లేదని, తులం బంగారం దిక్కు లేదన్నారు. కేసీఆర్ మైనారిటీ గురుకులాలు, షాదీ ఖానా ఏర్పాటు చేశారని చెప్పారు. బెదిరింపులకు పాల్పడితే ఇక్కడి ప్రజలకు బెదరని చెప్పారు. మెదక్ ప్రజలను గెలవాలంటే ఒక్క మంచితనం తోనే సాధ్యమని, బెదిరింపులకు భయపడేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, శేరి సుభాష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి, మల్లికార్జున్ గౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణా రెడ్డి, సురేందర్ గౌడ్ తో పాటు బీ ఆర్ ఎస్ అభ్యర్థులు, నేతలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు బస్టాండ్ నుంచి రామదాసు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు, హత్యలు

- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
- సిఎం రేవంత్‌పై ఎంపి డికె అరుణ ఆరోపణలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

ఓటు కోసం నేతల పాట్లు

- ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా
- వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం

నిజామాబాద్, ఫిబ్రవరి9 (జనంసాక్షి): మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా వ్యక్తి గతంగా ముఖముఖీగా మాట్లాడిస్తున్నారు. ముగ్గురు, నలుగురు, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ప్రత్యేక వాహనాలు సమకుర్చేందుకు సిద్ధవుతున్నారు. ఒకరిద్దరు ఓటర్లు ఉన్నా వారు కోరితే వాహన సదుపాయం కల్పిస్తామని, లేదంటే రాకపోకలకు రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ముందుగానే అందిస్తామని చెబుతున్నారు. ఆలస్యం చేస్తే తమ పోటీదారులు వలస ఓటర్ల నుంచి ఎక్కడ మాట తీసుకుంటారోనని అప్రమత్తమవుతున్నారు.

సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

ఖమ్మం, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏస్కూరు– పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

సిద్దిపేట, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : 2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

అన్నమయ్య, ఫిబ్రవరి9 (జనంసాక్షి) : అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. సదుం మండలంలో బర్డ్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఫామ్‌లలోని కోళ్లను అధికారులు చంపి పూడ్చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో అధికారులు పర్యటిస్తున్నారు. సదుం, అమ్మగారిపల్లి, కంభంవారిపల్లి, పుట్టావాండ్లపల్లిలో అధికారులు శానిటేషన్ చేపట్టారు. మరోవైపు చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలోనూ బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. ఓ ఫామ్‌లో రూ.17 లక్షల విలువైన కోళ్లు మృతి చెందాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370